بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

వీక్లీ బదర్ (Telugu) ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 7 సంచిక : 4

వార్షిక చందా 575/-రూ॥

27 జనవరి, 2022 క్రీ, శ. 27 సులహ్, 1401 హి, శ.

23 జమాది ఉస్సాని 1443 హి, ఖ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِنۡ یَّمۡسَسۡکَ اللّٰہُ بِضُرٍّ فَلَا کَاشِفَ لَہٗۤ اِلَّا ھُوَ ؕ وَاِنۡ یَّمۡسَسۡکَ بِخَیۡرٍ فَھُوَ عَلٰی کُلِّ شَیۡءٍ قَدِیۡرٌ ○ (سورۃ الانعام:18)

**అనువాదం:** కనుక అల్లాహ్ నీకు ఏదేని హాని కల్గించినచో దానిని అతడు తప్ప మరెవడు దూరము చేయడలేదు. అతడు నీకు ఏదేని మేలు కల్గించినచో అతడు ప్రతి దానిని శాసించు శక్తిమంతుడు.

**(అన్ఆమ్: 18).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో 126వ వార్షిక బహిరంగ సభల విజయవంతమైన, శుభప్రదమైన నిర్వాహణ.

**కోవిడ్ మహమ్మారి మనస్సులో దాగిన రాగద్వేశాలను దూరం చేయలేదు, అల్లాహ్ తాలా యొక్క ఈ హెచ్చరికల నుండి మానవుడు ఎలాంటి గుణపాఠంను నేర్చుకోలేదు. ఒకవేళ ఈ విధముగానే వ్యవహరిస్తున్నచో చాలా భయంకరమైన దుష్ఫలితాలు వెలువడుతాయి.**

---

**నేడు నేను ఇస్లాం యొక్క శాంతియుత కొన్ని బోధనలు మీముందుప్రస్తావించెదను. ఒకవేళ అందుకు అనుగుణముగా నడుచుకున్నచో ఈ ప్రపంచమే శాంతి సామరస్యతలకు నిలయంగా మారుతుంది.**

---

**ఒక ధర్మము వారు మరొకరి ధర్మ స్థాపకులను అసత్యులని ప్రకటిస్తూ వారిపై ఆరోపణలు చేయకూడ దని ఇస్లాం నేర్పుతున్నది. ● ఇతర మతాలన్ని అసత్యమైవని ఇస్లాం ప్రకటించడం లేదు. ● అన్ని మతాలలో ఒక అవతారపురుషుడు అవతరించాడని ఇస్లాం తెల్పుతుంది. ● పవిత్ర ఖుర్ఆన్‌లో ఉన్నటు వంటి వ ఇన్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలాఫిహా నజీరున్ కు అనుగుణముగా ప్రతి ముసల్మానుడు హజ్రత్ ఏసు క్రీస్తును, హజ్రత్ మూసా (అ) అదే విధముగా హైందవులు అవతారులనుకూడ గౌరవిస్తుంటాడు. ● ధర్మాన్ని విశ్వసించువారిని, ఆ ధర్మ అవతారులను గౌరవించండి అని ఇస్లాం బోధిస్తుంది.**

**● ఇస్లాం ఒక ఉగ్రవాద మతం అని, ప్రారంభ కాలంలో ప్రజలను బలవంతముగా ముసల్మానులుగా మార్చారు అనే ఒక తప్పుడు భావనలు ఇస్లాం ధర్మ విషయంలో గలవు. కాని ఇస్లాం ఆయా భావనలను ఖండిస్తుంది. ● ప్రపంచీకులు స్వీకరించనందున ఇస్లాం ఎవరిని శిక్షించలేదు, ఒకనేడు ముసల్మానులు ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచీకుల ఆసక్తి ఇస్లాం వెపు మళ్ళుతుంది. ● సంస్కరణయే ధ్యేయముగా ఉండాలి, శిక్షించడం వలన సంస్కరించబడుతాడా? లేకా క్షమించడం వలన సంస్కరించబడుతాడా? చూసుకోవాలి, కేవలం సంస్కరణయే ముఖ్యోద్దేశమై ఉండాలి. ● అన్ని రకాల వ్యవహారాలలో ఎదుటివారి హక్కులను దృష్టియందుంచు కోవాలని ఇస్లాం నేర్పుతుంది. ● గర్వించకూడదు, ఇతరులను చులకనగా చూడకుము, అవమానించకుము, గర్వితులకు ఎన్నడు ఉన్నతమైన స్థాయి లభించదు. వినమ్రతే నిజమైన నాయకత్వాన్ని అనుగ్రహిస్తుంది, ఈ నాయకత్వమే చాలా కాలం వరకు శాంతి, సామరస్యతలు స్థిరపడుటకు దోహదపడుతుంది.**

---

**జాల్సా శుభములను కూడ సభికులు తమ వెంటతీసుకవెళ్ళుదురుగాకా!, ఈ జల్సా కార్యక్రమాలను ఆలకించు ఉత్సాహాత, ఆసక్తి ప్రపంచీకులందరిలో కల్గుగాకా!, ఈ ఇస్లామీయ పవిత్రమైన బోధనల ఆధారముగా ఒక గుణాత్మకమైన మార్పును సృష్టించువారగుదురుగాకా!.**

---

**ముస్లిం టెలివిజన్ అహ్మదియ్య ఇంటర్నేషనల్ ద్వారా సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సభీకులనుద్దేశించి చేసిన విశ్వాసభరిత జల్సా ముగింపు ప్రసంగం.**

⌑ కరోణ కారణంగా హుజూర్ అన్వర్ గారి మార్గదర్శకాల మేరకు మరియు ప్రభుత్వ ఆదేశాల మేరకు తక్కువ స్థాయిలోనే జల్సాను నిర్వహించడం జరిగింది. ⌑ కాని లైవ్ స్ట్రీమింగ్ ద్వారా అహ్మదీయులందరు ప్రయోజనాన్ని పోందారు. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా 1లక్ష6వేల 46మంది జల్సా కార్యాక్రమాలను వీక్షించారు, ఆలకించారు. ⌑ 8 దేశాల నుండి ప్రాతినిధ్యం వహించారు. ⌑ దర్సుల్ ఖుర్ఆన్ మరియు దైవనామ స్మరణలతో నిండిన పరిసరాలు. ఉలమాల విశ్వాస భరితమైన ఉపన్యాసాలు. ⌑ దేశ 6 భాషలలో జల్సా కార్యక్రమాల అనువాదం. ⌑ జమాఅత్ సభ్యులకు అవగాహన కల్పించడం కోసం శిక్షణ భాగంలో తయారు చేయబడిన ఒక డాక్యూమెంటరీని కూడ చూపించడం జరిగింది. ⌑ వివాహ ప్రకటనలు. ⌑ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా జల్సా ప్రసారాలు. ⌑ శాంతియుత వాతవరణంలో జల్సా కార్యామ్రాలన్నియు విజయవంతముగా పూర్తి గావించబడ్డాయి.

**నివేధిక: మన్సూర్ అహ్మద్ మస్రూర్ (నివేధిక ఇంచార్జ్)**

అల్ హందులిల్లాహ్ జల్సా సాలాన ఖాదియాన్ బుస్తాన్ అహ్మద్ విశాల ప్రాంగణంలో దివి: 24,25,26 డిసంబర్ 2021 శుక్ర, శని, ఆదివారాలలో నిర్వహించబడి ఎంతో విజయవంతముగా ముగింపుకు చేరుకున్నది. కరోణ యొక్క ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి మార్గదర్శకాలు మరియు సూచనల మేరకు ఖాదియాన్‌కు చేరుకొని జల్సా కార్యక్రమాలను వినాలనుకునే వారి సంఖ్యను పరిమితంగా నిర్ధారించి నప్పటికి లైవ్ స్ట్రీమింగ్ ద్వారా భారత దేశ అహ్మదీయులందరు ఈ జల్సా నుండి పూర్తి స్థాయిలో లబ్ధిని పొందారు. అదే విధముగా ఇతర దేశాల ప్రజలు కూడ ఖాదియాన్ జల్సా కార్యక్రమాలను చూశారు, విన్నారు. అల్లాహ్ తాలా ఈ విధముగా సమస్యలను అధిగమించే మార్గలను చూపి ప్రచార మరియు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించు మార్గంను చూపాడు. రెండు సంవత్సరాల విరామం తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రత్యేక మార్గదర్శకాలు మరియు దుఆల వలన ఈ జల్సాను నిర్వహించడం సాధ్యమైనది. ఈ జల్సా ఖాదియాన్ దారుల్ అమాన్ నగరాన్ని డిసంబర్ మాసంలో మరొకసారి సువాసనలతో, అందచందాలతో నింపింది. మరొకసారి ఖాదియాన్ వాసులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అతిథులను ఆహ్వానించారు. ఈ క్రమంలో వారు తమ తమ ఇళ్ళను, వీధులను, దారులను శుభ్రం చేసుకున్నారు. ప్రతి ఒక్కరు తమకు అనుగుణముగా జల్సా కోసం సిద్దమైయ్యారు. సామూహిక శ్రమాధానల ద్వారా ఖాదియాన్ నగరాన్ని పరిశుభ్రపరిచారు. జల్సాకు కొన్ని రోజుల ముందు నుండే వీధులను, ఇళ్ళను రంగు రంగుల విద్యుత్ దీపాలతో, వీధులను ట్యూబ్‌లైట్స్‌తో ఆలకరించి వెలిగించారు.

(రాబోవు సంచికలో చదవండి).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చిన ప్రస్తావన ఇలా గలదు. ఈ ఆంశంను గూర్చి అనేక కథనాలు గలవు. కొన్ని కథనాలు వివిధ కోణాలలో ప్రస్తావించడం జరిగింది. కావున వాటిని కూడ ప్రస్తావించడం జరుగుతుంది. కాని అవన్నియు ఒకే విధమైన కథనాలుగా అనిపిస్తుంటాయి. వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించుతాను.

ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చాలా ఘడమైన మిత్రుత్వాన్ని కల్గియుండేవారు.

" రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయంలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు ఏదో పనిపై బయటికి వెళ్ళి యుండెను. వారు తిరిగి మక్కాకు చేరుకున్న తరువాత వారి సేవకురాలు ఒకరు వారితో ఇలా అన్నది. మీ స్నేహితుడు (నవూజ్ బిల్లాహ్) పిచ్చివాడైనాడు. చిత్ర విచిత్రమైన సంభాషణలు చేస్తున్నాడు. నాపై ఆకాశపు దేవదూతలు అవతరిస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నాడు.

బాల్య మిత్రులెవరైతే ఉంటారో వారికి వారి బాల్య స్థితిగతులే ఒక గొప్ప మహత్యంను పోలి ఉంటాయి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి చాలా పెద్ద పెద్ద బాధలను అనుభవించారు. రకరకాల సమస్యలు, కష్టాలను , దు:ఖాలను ఎదుర్కొన్నారు. కాని అందరి కంటే ఎక్కువ వారే బాధించబడ్డారు. వారే అందరి కంటే ఎక్కువ హింసించ బడ్డారు. అదే విధముగా ప్రవక్తుత్వ పీఠంపై అందరి కంటే ముందుగా వారినే కూర్చోబెట్టారు.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రచారం వలన హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ , హజ్రత్ జుబైర్ బిన్ అవామ్, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ లు ఇస్లాంను స్వీకరించారు.

హజ్రత్ అబూబకర్ రజి బానిసలను విడిపించు విషయంను గూర్చి ఒక కథనము గలదు. హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించిన సమయంలో వారి వద్ద 40వేల దిర్హాలు ఉండేవి. వారు రజి వాటిని దైవ మార్గంలో ఖర్చు చేశారు. అల్లాహ్‌ను ఎంచుకున్నందున బాధించడే ఆ 7గురు వ్యక్తులను విడిపించుటకు కూడఖర్చు చేశారు. వారు రజి హజ్రత్ బిలాల్ రజి, ఆమిర్ బిన్ ఫుహైరహ్‌రజి, జినరహ్ , నహ్‌దియ్య మరియు వారి కుమార్తే, బని ముఅవమ్మిల్ బానిసరాలు మరియు ఉమ్మే ఉబైస్‌లను విడిపించారు.

ఈ ప్రస్తావన ఇక ముందు కూడకొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్. స్వేచ్ఛ కల్పించు కథనాలు మరి కొన్ని గలవు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 10 డిసంబర్ 2021, (10 ఫతహ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ـ مٰلِكِ يَوْمِ الدِّينِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ـ
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ـ

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చిన ప్రస్తావన ఇలా గలదు. ఈ ఆంశంను గూర్చి అనేక కథనాలు గలవు. కొన్ని కథనాలు వివిధ కోణాలలో ప్రస్తావించడం జరిగింది. కావున వాటిని కూడ ప్రస్తావించడం జరుగుతుంది. కాని అవన్నియు ఒకే విధమైన కథనాలుగా అనిపిస్తుంటాయి. వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించుతాను. ఉసదుల్ ఘాబాలో హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు విషయమును గూర్చి ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజిఇలా తెలిపారు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించుటకు పూర్వము ఒకసారి యమన్‌కు వెళ్ళాను. అజద్ తెగకు చెందిన ఒక వృద్ధుని వద్ద అతిథిగా బస చేశాను. అతడు ఒక ధార్మిక పండితుడు. దైవ గ్రంథాలను పారాయణం చేశాడు. అతనికి ప్రజల పుట్టు పూర్వోత్తరాలను గూర్చిన విద్యలో అనుభవం గలదు. అతడు నన్ను చూడగానే ఇలా అడిగాడు. బహుశా నీవు మక్కాకు చెందినవాడు. అందుకునేను అవును మక్కాకు చెందిన వాడనే అని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత అతడు నీవు ఖురైష్‌కు చెందిన వాడవు అనుకుంటున్నాను అని అన్నాడు. అందుకు నేను అవును ఖురైష్‌కు చెందిన వాడనే అని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత అతడు మరల నీవు తైమి తెగకు చెందిన వాడవని భావిస్తున్నాను. అందుకు నేను అవును నేను తైమ్ బిన్ ముర్ర తెగకు చెందిన వాడను, నేను అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ మరియు కఅబ్ బిన్ సఅద్ బిన్ తైమి ముర్ర సంతానానికి చెందిన వాడను అని సమాధానం ఇచ్చాను. అప్పుడు అతడు నీ కోసం నేను చెప్పవలసిన ఒక విషయం మిగిలిన యున్నది అని అన్నాడు. ఇక్కడ అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ అనే పేరు ఉన్నది. నా అంచనా ప్రకారం అప్పటి వరకు ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అబ్దుల్లాహ్ అని నామకరణం చేయకుండా ఉండవచ్చును. కాని ఇక్కడ మాత్రం ఆ కథనము గలదు. మొత్తానికి అతడు మాత్రం నీకు చెప్పడానికి నా వద్ద ఒక విషయం ఉన్నది అని అన్నాడు. అందుకు నేను అదేమిటి? అని అడిగాను. అందుకు అతడు ముందు నీవు నీ దుస్తువులను జరిపి చూపించుము అని అడిగాడు. అందుకు నేను అలా చేయను, నీవు అలా ఎందుకు చేయమంటున్నావో నీవే చెప్పుము అని ప్రశ్నించాను. అందుకు అతడు నేను సరైన మరియు నిజమైన విషయాన్ని నీకు తెల్పుచున్నాను. ఒక ప్రవక్త మక్కాలో జన్మించును. ఒక పెద్దవయస్కుడు మరియు ఒక యువకుడు ఆ ప్రవక్త కార్యనిర్వాహణలో సహాయకులుగా నిలుస్తారు. ఇక యువకుడి విషయానికి వచ్చినచో అతడు కష్టాలను ఎదుర్కొనువాడు, సమస్యలను అడ్డుకునేవాడిగా నిలుస్తాడు. ఇక పెద్ద వయస్కుని విషయానికి వచ్చినచో అతడు తెల్లగా, బక్కపలుచ శరీరాన్ని కల్గియుంటాడు. అతని కడుపుపై ఒక గింజ ఉంటుంది. అతని ఎడుమ తొడపై ఒక చిహ్నము ఉంటుంది. కావున నేను చూపించమని నిన్ను కోరినందున నీవు నాకు ఆ గుర్తును చూపించాలని ఏమియు లేదు. నీలో ఉన్నటు వంటి ఇతర అన్ని లక్షణాలు నా దృష్టిలో పూర్తి గావించబడ్డాయి. కాని గోప్యముగా ఉన్న ఆ ఒక్కటే నాకు కనిపించడం లేదు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: అప్పుడు నేను నా పొట్టపై ఉన్న దుస్తువులను ప్రక్కకు జరిపి చూపించాను. అప్పుడు అతడు నా బొడ్డు పైన ఉన్నటు వంటి నల్లటి గింజను చూసి ఇలా అన్నాడు. కాఅబ దేవుని ప్రమాణం! నీవే ఆ పెద్ద వయస్కుడవు. నేను నీ ముందు ఒక విషయాన్ని ప్రస్తావించుతున్నానను. దానికి అనుగుణముగా నీవు జాగ్రతగా నడుచుకొనుము. అందుకు హజ్రత్ అబూబకర్ రజి అదేమిటి? అని అడిగాడు. అతడు ఇలా అన్నాడు. జాగ్రతగా ఉండుము!. మార్గదర్శకము నుండి మడమ త్రిప్పకుము. ఆదర్శవంతమైన మరియు పటిష్టమైన మార్గమును గట్టిగా పట్టుకొనుము. దేవుడు నీకు అనుగ్రహించిన సిరిసంపదల విషయంలో నీవు దేవునికి భయపడుము. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఇలా తెలిపారు: నేను యమన్‌లో నా పనిని పూర్తి చేసుకొని , ఆ వృద్ధ ధార్మిక పండితుడినికి వీడ్కొలు పలికడానికి అతడి వద్దకు వెళ్ళగా, అతడు నేను ఆ దైవ ప్రవక్త వైభవాన్ని గూర్చి వ్రాసిన నా ఈ కవితలను నీవు గుర్తు చేస్తావా? అని అడిగాడు. అందుకు నేను గుర్తుచేస్తాను అని అన్నాను. అప్పుడు

అతడు కొన్ని పంక్తులను చదివి వినిపించాడు. హజ్రత్ అబూబకర్ రజి మరల ఇలా తెలిపారు. ఆ తరువాత నేను మక్కాకు చేరుకున్నాను. అప్పటి వరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ ప్రకటన జరిగింది. ఆ తరువాత ఉక్బా బిన్ ముఅయిత్, షఇబ, రబిఅ, అబూ జహల్, అబూ బుఖ్తరి మరియు ఖురైష్‌లకు చెందిన కొంత మంది నాయకులు నా వద్దకు వచ్చారు. నేను వారితో ఇలా అన్నాను. మీరందరు ఇలా ఏకమై రావడానికి గల కారణమేమిటి? మీపై ఏదైన కష్టం వచ్చిపడిందా? లేక ఏదైన సమస్య ఎదురైనదా? అని అడిగారు. అందుకు వారు ఓ అబూబకర్! చాలా పెద్ద సమస్య వచ్చిపడింది. నీవు తిరిగి వచ్చావు కావున ఈ సమస్యను నీవే పరిష్కరిస్తావు అనే ఆలోచనలో ఉన్నాము. నీవే మాకు దిక్కు. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు. నేను వారిని చాలా మంచిగా అడిగాను. నేను వారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అడిగాను. అందుకు వారు హుజూర్ (స) ఖదీజా రజి గృహంలో ఉన్నారని తెలిసింది. నేను అక్కడికి చేరుకొని తలుపును తట్టాను. హుజూర్ (స) బయటికి వచ్చారు. అప్పుడు నేను వారితో ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు (స) మీ వంశ పారంపర్యముగా వస్తున్నటు వంటి ఇంటిని వదిలి వేశారా?. మీరు (స) మీ తాత ముత్తాతల ధర్మాన్ని విడనాడారా? అని అడిగాను. అందుకు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబూబకర్ ! నేను అల్లాహ్ ప్రవక్తను. మీ వైపు మరియు మీ ఇలాంటి ఇతర ప్రజలందరి వైపు పంపబడ్డాను. కావున నీవు అల్లాహ్‌ను విశ్వసించుము అని హితబోధ చేశారు. అందుకు నీ వద్ద ఆధారాలేమి ఉన్నాయి? అని నేను అడిగాను. అప్పుడు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: యమన్‌లో నిన్ను కలిసిన ఆ వృద్ధ వ్యక్తి అని సమాధానం ఇచ్చారు. అందునే నేను యమన్‌లో అనేక మంది వృద్ధులను నేను కలిసాను అని అన్నాను. అప్పుడు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు తన కవితలను వినిపించిన వృద్ధుడు అని మరల సమాధానం ఇచ్చారు. అప్పుడు నేను ఓ నా ప్రియస్నేహితుడా! నీకు ఎవరు ఈ విషయాన్ని తెలిపారు? అని అడిగాను. అందుకు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా కంటే పూర్వము అవతార పురుషుల వద్దకు వచ్చే దైవదూత అని సమాధానం ఇచ్చారు. అప్పుడు నేను వారితో అలాగైనచో మీరు మీ చేతిని ముందుకు చాపండి, అల్లాహ్ తప్ప మరో ఆరాధ్య దైవం లేదని, మీరు (స) అల్లాహ్ యొక్క సందేశహరులని నేను సాక్ష్యమిస్తాను అని అన్నాను. హజ్రత్ అబూబకర్ రజి ఇలా తెలిపారు: ఆ తరువాత నేను తిరిగి వచ్చాను. నేను ఇస్లాంను స్వీకరించడం వలన మక్కాలోని రెండు పర్వతాల మధ్యలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మించిన మరొకరు సంతోషంగా లేకుండిరి. (ఉసదుల్ ఘాబా, ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 312,313, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008)

ఉసదుల్ ఘాబాకు చెందిన ఆధారం ఇది. బహుశా మరికొన్ని చోట్ల కథనాలు తెల్పునప్పుడు హెచ్చుతగ్గులు జరుగవచ్చును. అయినా కూడ వాటిలో చాలా వరకు నిజాలే ఉంటాయి.

రియాజ్ న్నజిరతులో హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు ఘటన ఈ విధముగా గలదు. ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఉమ్మే సల్మా రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చాలా ఘడమైన మిత్రుత్వాన్ని కల్గియుండేవారు. హుజూర్ (స) అవతరించిన కాలంలో, ఖురైష్‌లకు చెందిన ప్రజలు హజ్రత్ అబూబకర్ రజి వద్దకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. ఓ అబూబకర్! నీ స్నేహితుడు పిచ్చివాడైనాడు. (నవూజ్ బిల్లాహ్) హజ్రత్ అబూబకర్ రజి ఏమైంది? అని ప్రశ్నించారు. అందుకు వారు నీ స్నేహితుడు మస్జిద్ హరామ్‌లో ప్రజలకు ఏకేశ్వరోపాసన అనగా ఒకే దైవం వైపు ఆహ్వానిస్తున్నాడు. ఆపై తనను తాను ప్రవక్తనని ప్రకటించుకొనుచున్నాడు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి వారిలో ఇలా అన్నారు. వారు ఈ మాటను అన్నారా? అని మరల అడిగారు. అదుకు ప్రజలు అవును, ఈ మాటలను వారు మస్జిద్ హరామ్‌లో అంటున్నాడు అని సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో హజ్రత్ అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని వారి ఇంటి తలుపును తట్టారు. ఆపై హుజూర్ (స) బయటికి పిలిచారు. హుజూర్ (స) వారి ముందుకు రాగానే హజ్రత్ అబూబకర్ రజి వారితో ఇలా అన్నారు. ఓ అబూల్ ఖాసిం! నీ గురించి నాకు కొన్ని విషయాలు తెలిసాయి. అందుకు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ అబూబకర్ ! నా గురించి నీకు ఏ విషయం తెలిసింది?. అందుకు అబూబకర్ రజి మీరు (స) ప్రజలను దైవ ఏకారాధనవైపు ఆహ్వానిస్తున్నారని, పైగా మీరు దేవుని వైపు నుండి అవతార పురుషులని ప్రకటించుకున్నట్లుగా తెలిసింఇ. అప్పుడు ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును . ఓ అబూబకర్! నిశ్చయముగా వైభవోపేతుడైన నా సంరక్షకుడు నన్ను భయపెట్టువాడిగా, శుభవార్తలను అందించువాడిగా అవతరింపజేశాడు. పైగా నన్ను ఇబ్రాహీం దుఆకు నిదర్శనముగా మలిచాడు. ప్రజలందరి వైపు నన్ను పంపాడు అని వివరించారు. హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! మీరు అసత్యమాడుచుండగా నేను ఎన్నడు చూడలేదు. మీరు (స) నిశ్చయముగా మీ న్యాస వైభవం దృష్ట్యా, బంధువు మిత్రుల పట్ల ప్రేమానురాగాలను చూపడం, మంచి మంచి పనులు చేపట్టడం వలన ప్రవక్తుత్వానికి మీరే ఎక్కువ అర్హులు. కావున మీరు మీ చేతిని ముందుకు చాపండి. నేను మీ బైఅత్ చేస్తాను అని అన్నారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతిని ముందుకు చాపగా హజ్రత్ అబూబకర్ రజి హుజూర్ (స) బైఅత్ చేశారు. ఆపై హుజూర్ (స) ను బలపరిచారు. ఆపై హుజూర్ (స) తీసుకవచ్చిన సందేశం సత్యమైనదని అంగీకరించారు. కావున అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను ఇస్లాం వైపు ఆహ్వానించినప్పుడు వారు రజి ఏ మాత్రం సంకోచించలేదు, తిరస్కరించలేదు. (అర్రియాజ్ న్నజరతు సంపుటి 1, పుట 54-58, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2014).

మరొక కథనములో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: నేను ఎవరికి ఇస్లాం సందేశాన్ని ఇచ్చిన కూడ వారు సంకోచించారు, తిరిస్కరించారు. ఆపై వేచిచూడసాగారు. కాని అబూబకర్ రజి అలా కాదు. నేను వారికి ఇస్లాం సందేశాన్ని అందించడంతో వారు అందుకు వెనుకడగు వేయలేదు, వారు దానిని తిరస్కరించలేదు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 3, పుట 205-206, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003).

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఓ ప్రజలారా! అల్లాహ్ తాలా నన్ను మీ వైపు అవతరింపజేశాడు. కాని మీరు మాత్రం నీవు అసత్యవంతుడవు అని తిరస్కరించారు, కాని అబూబకర్ రజి మీరు సత్యవంతులని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చాడు. వారు తమ ప్రాణాలు, సిరిసంపదలతో నా పట్ల సానూభూతిని చూపుతూ సహాయాన్ని అందించారు. (సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి (స) బాబ్ ఖౌలన్నబి (స) లౌ కుంత ముత్తఖిజ ఖలీల హదీస్ 3661) ఇది బుఖారికి చెందిన కథనము.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు ఘటనను గూర్చి ఒకచోట ఇలా తెలిపారు: " రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయంలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్‌హు ఏదో పనిపై బయటికి వెళ్ళి యుండెను. వారు తిరిగి మక్కాకు చేరుకున్న తరువాత వారి సేవకురాలు ఒకరు వారితో ఇలా అన్నది. మీ స్నేహితుడు (నవూజ్ బిల్లాహ్) పిచ్చివాడైనాడు. చిత్ర విచిత్రమైన సంభాషణలు చేస్తున్నాడు. నాపై ఆకాశపు దేవదూతలు అవతరిస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నాడు. హజ్రత్ అబూబకర్ రజి వెంటనే అక్కడి నుండి లేచి నేరుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకొని ఇంటి తలుపును తట్టారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి రాగా, హజ్రత్ అబూబకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. నేను మీతో కేవలం ఒకే ఒక విషయంను గూర్చి అడిగితెలుసుకోవడం కోసం వచ్చాను. దేవుని దూతలు మీ వద్దకు వస్తున్నట్లుగా, మీతో మాట్లాడుతున్నట్లుగా మీరు ప్రచారం చేశారా? రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఎక్కడ మోసపోతారో అనే ఆలోచనతో వివరించుటకు ప్రయత్నించారు." మన వద్ద ఉన్నటు వంటి చారిత్రత్మక గ్రంథాలలో ఈ విధముగానే ఉన్నది. " కాని హజ్రత్ అబూబకర్ రజి మీరు వివరించకండి. మీరు అలా ప్రచారం చేశారా? లేదా? నాకు తెలుపండి. అప్పుడు కూడ రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరల వారు ఎక్కడ దేవదూతలు ఏ రూపంలో ఉంటారు?, ఏ విధముగా అవతరిస్తారు? అని ప్రశ్నిస్తారో అనే ఆలోచనలతో వివరించుటకు ప్రయత్నించారు. కాని హజ్రత్ అబూబకర్ రజి మరల ఇలా అన్నారు. లేదు లేదు. మీరు (స) ప్రచారం చేశారా? లేదా? అనే

విషయమొక్కటే తెల్పండి అని అడిగారు. అప్పుడు హుజూర్ (స) అవును అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి నేను మిమ్ములను విశ్వసించుతున్నాను అని ప్రకటించారు. మరల వారు రజి ఇలా అన్నారు. ఓ రసూలుల్లాహ్ (స)!. మీ ఆధారాలు చూపడానికి ప్రయత్నించినప్పుడు నేను ఎందుకు అడ్డుకున్నాను అనగా నేను కేవలం దృష్య రూపకంగా విశ్వసించాలనుకున్నాను. అంతేగాని ఆధారపూర్వకముగా కాదు. ఎందుకనగా మీరు (స) సత్యవంతుల, సద్గుణవంతులని స్వీకరించబడినప్పుడు ఆధారాల ఆవశ్యకతే ఉండదు. మొత్తానికి మక్కా ప్రజలు ఏ అంశాన్నైతే గోప్యముగా ఉంచారో దానిని హజ్రత్ అబూబకర్ రజి తమ ఆచరణల ద్వారా స్పష్టపరిచారు. " (తఫ్సీరే కబీర్ సంపుటి 2, పుట 251-525)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరొక ప్రాంతంలో హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించు ఘటనను గూర్చి ఇలా తెలిపారు: ఇక్కడ ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావించవలసి వచ్చిందనగా ఇచట మరొక కథనమును ఆధారము చేసుకొని తెలిపారు: " హజ్రత్ అబూబకర్ రజి విశ్వసించు విధానం చాలా విచిత్రముగా ఉన్నది. హుజూర్ (స) పై దైవవాణి " అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవవాణి అవతరించినప్పుడు " ప్రవక్తుత్వ ప్రకటన చేయమని దైవవాణి అవతరించినప్పుడు హజ్రత్ అబూబకర్ రజి మక్కాకు చెందిన ఒక నాయకుడి ఇంట్లో కూర్చొని ఉన్నారు. ఆ నాయకుడి సేవకురాలు వారి వద్దకు చేరుకొని ఖదీజరజికు ఏమైందో ఏమో తెలియడం లేదు. నా భర్త హజ్రత్ మూసా (అ) వలే దైవం నుండి అవతరించబడని ఒక ప్రవక్త అని ప్రచారం చేస్తుంది అని తెలిపింది. ఆ విషయం విని అక్కడ ఉన్నవారు నవ్వుకోసాగారు. అలా మాట్లాడుకునే వారిని పిచ్చివాళ్ళని ఏగతాళి చేయసాగారు. కాని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి పూర్తి అవగాహన ఉన్నటు వంటి హజ్రత్ అబూబకర్ రజి వెంటనే అక్కడి నుండి లేచి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. ఆపై మీరు (స) ఏమైన ప్రకటన చేశారా? అని అడిగారు. అందుకు హుజూర్ (స) అవును, అల్లాహ్ తాలా నన్ను ఈ ప్రపంచ సంస్కరణ కోసం అవతరింపజేశాడు, ఆపై అన్యారాధానలను అంతమొందించుమని ఆదేశించాడు అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అబూబకర్ రజి ఎలాంటి ప్రశ్నలు అడుగకుండానే నా తల్లి దండ్రుల ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. మీరు ఎన్నడు అబద్ధమాడలేదు, అలాంటిది నీవు దేవుని విషయంలో అబద్ధం అడుతావని నేను అనుకోవడం లేదు. కావున నేను విశ్వసిస్తున్నాను. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదు. మీరు అల్లాహ్ తాలా యొక్క సందేశహరులు అని వ్యక్తపరిచారు. ఆ తరువాత అబూబకర్ రజి వారి మంచితనాన్ని మరియు దార్మికతను అర్థం చేసుకునే నవయువకులను " అనగా హజ్రత్ అబూబకర్ రజి మంచి తనం, నిష్టాపరతకు అభిమానంగలవారిని "ఏకం చేసి వారికి నచ్చజెప్పసాగారు. అలా 7గురు వ్యక్తులు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు. ఈ నవయువకులందరు 12 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్కులకు చెందినవారు."

(యూరప్ పర్యటన, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పుట 543-544)

మరొక చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటననే ఈ విధముగా తెలిపారు: " హజ్రత్ అబూబకర్ రజి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను కేవలం ఒకే ఒక ఆధారంతో విశ్వసించారు. ఆ తరువాత వారికి ఎన్నడు కూడ ఒక క్షణం కోసం కూడ ఎలాంటి అనుమానం రాలేదు. " ఆ ఆధారమును గూర్చి ప్రస్తావించుతున్నారు. కాని తెలిపే విధానాలు భిన్నముగా ఉంటాయి. " ఆ ఆధారమేమనగా, వారు రజి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను బాల్యం నుండి చూశారు. హుజూర్ (స) ఎన్నడు కూడ అబద్ధమాడలేదు అనే విషయం కూడ వారికి తెలుసు. ఏనాడు ఏలాంటి అల్లరి పనులు చేయలేదు. ఏనాడు కూడ అపవిత్రమైన, దుర్భాషలతో కూడిన మాటలు హుజూర్ (స) నోటి వెంట రాలేదు. ఈ విషయాలన్ని వారికి తెలుసు. అంతకు మించి వారు మరెలాంటి ధర్మశాస్త్రమును ఎరుగరు. దానిని ఆధారము చేసుకొని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను పరిశీలించి చూడలేదు. మరెలాంటి చట్టాన్ని అనుసరించలేదు. దేవుని ప్రవక్త ఎలా ఉంటాడు? అనే విషయం కూడ వారికి తెలియదు. అందుకు ఎలాంటి సత్య నిదర్శనాలు ఉంటాయి? అనే విషయంకూడ వారికి తెలియదు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు అబద్ధమాడలేదు అనే విషయం ఒక్కటే వారికి తెలుసు. వారు రజి ఒక ప్రయాణం చేశారు. వారు తిరిగి వస్తుండగా మార్గమధ్యలోనే ఎవరో ఒకరు వారితో మీ స్నేహితుడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) నేను దేవుని ప్రవక్తను అని ప్రకటించుకున్నాడు అని తెలిపారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇలా ప్రకటించుకున్నారా? అని మరల అడుగగా, అవును అని ఆ వ్యక్తి సమాధానం ఇచ్చాడు. అప్పుడు వారు రజి ఇలా అన్నారు. అలాగైనచో వారు అబద్ధమాడరు, వారు ఎప్పుడు సత్యమే పలుకుతారు. ఎందుకనగా వారు ఏ వ్యక్తిని గూర్చి అబద్ధమాడనప్పుడు దేవున్ని గూర్చి ఎందుకు అబద్ధమాడుతారు?.

మానవుల విషయంలో వారు ఏ మాత్రం అన్యాయముగా వ్యవహరించనప్పుడు ఇప్పుడు వారు ఇంత పెద్ద అబద్ధాన్ని ఎలా ఆడగలరు?. వారి ఆత్మలను ఎలా నాశనం చేయగలరు?. కేవలం ఈ ఒక్క ఆధారంతోనే హజ్రత్ అబూబకర్ రజి రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించారు. ఈ ఆధారాన్నే అల్లాహ్ తాలా కూడ ప్రామాణికంగా నిర్ణయించాడు. కావున ఇలా అన్నాడు: నీవు ప్రజలతో ఇట్లనుము: ఫఖద్ లబిస్తుం ఫికుం ఉమురన్ మ్మిన్ ఖబ్‌లిహీ అఫలా తాఖిలూన్ (యూనూస్: 17) నేను చాలా కాలం వరకు మీ మధ్యలోనే నివసించాను. ఆ జీవితాన్ని చూడండి. ఆ కాలంలో నేను ఎన్నడు కూడ మీకు ఎలాంటి ద్రోహాన్ని తలపెట్టలేదు. అలాంటప్పుడు ఇప్పుడు నేను అల్లాహ్ విషయంలో ఎందుకు ద్రోహాన్ని తలపెట్టదెను . ఈ ఆధారాన్నే హజ్రత్ అబూబకర్ రజిను స్వీకరించారు. అందుకే ఒకవేళ వారు (స) దేవుని ప్రవక్తనని ప్రకటించుకున్నచో వారు సత్యమే పలుకుచున్నారు. ఈ విషయాన్ని నేను కూడ విశ్వసించుతాను. ఆ తరువాత వారి మనస్సుకి ఎన్నడు ఎలాంటి అనుమానం తట్టలేదు. వారి విశ్వాసంలో ఎలాంటి చలనం రాలేదు. వారిపై పెద్ద పెద్ద సమస్యలు వచ్చిపడ్డాయి. వారు తమ ఆస్తులను, జన్మస్థలాలను వదులుకున్నారు. తమ బంధువు మిత్రులతో పోరాడవలసి వచ్చింది. కాని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం సత్యత విషయంలో ఎలాంటి అనుమానం చోటు చేసుకోలేదు. (బైఅత్ కర్నేవాలోంకే లియే హిదాయాత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 6, పుట 76-77)

ఒక సందర్భములో బైఅత్ చేయువారికి మార్గదర్శకాలను సూచిస్తూ, నచ్చజెప్పుతున్నారు. ఆ క్రమంలో వారు రజి హజ్రత్ అబూబకర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించు ఘట్టమును గూర్చి ఇలా తెలిపారు:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హుకు సిద్దీఖ్ అనే బిరుధు ఇవ్వడానికి గలకారణాలను అనగా వారి రజిలో ఎలాంటి మహత్యములు ఉన్నాయనే విషయాన్ని అల్లాహ్‌యే బాగుగా ఎరుగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా కూడ తెలిపారు: వారి మనస్సులో ఉన్నటు వంటి స్వచ్ఛత వలన హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు గారికి ప్రాధాన్యత లభించినది. ఒకవేళ క్షుణ్ణముగా పరిశీలించి చూసినచో హజ్రత్ అబూబకర్ రజి ప్రదర్శించిన సత్యతకు ఉదాహరణ మనకు మరెక్కడ కూడ లభించదు. వాస్తవమేమనగా ప్రతి యుగంలో ఏ వ్యక్తి అయినా సత్యత యొక్క మహత్యములను పొందాలనుకున్నచో అతడు ముందుగా హజ్రత్ అబూబకర్ రజి విశిష్టతలను, లక్షణాలను, స్వభావాలను తమలో పుట్టించుకోవడం కోసం సాధ్యమైనంత మేరకు కృషి చేయాలి. ఆ తరువాత చివరి ప్రయత్నం వరకు దుఆలు చేయాలి. అబూబకర్ రజి స్వాభావిక నీడ తనపై పడునట్లు చేసుకోనంత వరకు, వారి గుణగణాలలో మమేకం కానంత వరకు సత్యత యొక్క మహత్యములను పొందలేరు. "

మరల ఇలా తెలిపారు: "అబూబకర్ స్వభావం ఏమిటి?. దానిని గూర్చి వివరముగా చేర్చించుకునే, సంభాషించుకునే సమయం కాదిది. ఎందుకనగా దానిని వివరించడానికి చాలా సమయం పడుతుంది." మరల ఇలా తెలిపారు." నేను సంక్షిప్తముగా ఒక ఘటనను మీకు తెలియజేస్తాను. అదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయంలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు సిరియా వైపు వ్యాపారం కోసం వెళ్ళారు. వారు తిరిగి వస్తున్న తరుణంలో మార్గమధ్యలో ఒక వ్యక్తి వారి రజిని కలిసాడు. వారు రజి అతనిని మక్కాకు చెందిన విషయాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఏదైన క్రొత్త సమాచారం ఉన్నాదా? అని అడిగారు. సాధారణముగా ఎవరైన ఏ ప్రాంతానికైన ప్రయాణించినచో తిరిగి వస్తున్న క్రమంలో తమ ప్రాంతవాసులు కలిసినప్పుడు ఆ ప్రాంత విషయాలను గూర్చి అడిగి తెలుసుకుంటారు. మొత్తానికి ఆ వ్యక్తి క్రొత్త విషయమేమనగా, నీ మిత్రుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వపు

వాగ్దానం చేశాడు. హజ్రత్ అబూబకర్ రజి ఆ విషయాన్ని వినడంతోనే ఒకవేళ వారు అలా ప్రకటన చేసినచో నిస్సందేహముగా వారు సత్యవంతులే.

ఈ ఒక్క ఘటనతోనే వారి రజికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ఎలాంటి సదభిప్రాయం ఉన్నదో అర్థమవుతుంది. మహత్యములు కూడ అవసరం లేదనుకున్నారు. వాస్తవమేమనగా ప్రకటన చేసిన వ్యక్తిని గూర్చి తెలియని వ్యక్తియే మహత్యములను కోరుకుంటాడు. పౌరుషం కల్గిన వారికి, సంతృప్తి చెందు వారి అవసరముండును. కాని ఆ వ్యక్తిని గూర్చి పూర్తిగా తెలిసిన వారికి అతని నుండి మహత్యములను కోరవలసిన అవసరం ఏమున్నది?. మొత్తానికి హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్హు మార్గ మధ్యలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ వాగ్దానం విని విశ్వసించారు. ఆ తరువాత మక్కాకు చేరుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. ఆపై మీరు ప్రవక్తుత్వ వాగ్దానం చేశారా? అని అడిగి తెలుసుకున్నారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును నిజమే అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి మిమ్ముల బలపర్చువారిలో నేనే అందరి కంటే మొదటి వాడిని అనే విషయానికి మీరు సాక్షముగా నిలువండి అని అన్నారు. వారు రజి కేవలం మాట సహాయంగా అనలేదు. వాస్తవానికి వారు రజి " అనగా హజ్రత్ అబూబకర్ రజి " తమ ఆచరణల ద్వారా తన వాగ్దానాన్ని నిరూపించి చూపారు. మరణ సమయం వరకు పాటించారు. మృతి చెందిన తరువాత కూడ వీడలేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 372-374)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అర్రహ్మాన్ సూక్తి వ లిమన్ ఖాఫ మఖామ రబ్బిహి జన్నతాని (అర్రహ్మాన్: 47) తన దేవునికి భయపడువారికి రెండు స్వర్గాలు గలవు. వలిమన్ ఖాఫ మఖామ రబ్బిహి జన్నతాని ఏవరైతే తన దేవునికి భయపడుతుంటారో వారికి రెండు స్వర్గాలు అనే సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ఉదాహరణను ఇస్తూ ఇలా తెలిపారు: " హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజినుచూడండి. వారు సిరియా నుండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యలో ఒక వ్యక్తి కలిసాడు. ఏదైన క్రొత్త విషయం తెల్పుము అని వారు రజి అతనిని అడిగారు. అందుకు ఆ వ్యక్తి అంత క్రొత్త విషయాలు ఏమి లేవు గాని, నీ స్నేహితుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ వగ్దానం చేశాడు అని అన్నాడు. ఈ వినడంతోనే హజ్రత్ అబూబకర్ రజి అతనితో ఒకవేళ వారు ప్రవక్తుత్వ ప్రకటన చేసినచో నిశ్చయముగా వారు సత్యవంతులే. వారు అబద్ధమాడరు అని అన్నారు. ఆ తరువాత నేరుగా హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకున్నారు. మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. అందరి కంటే ముందు మిమ్ములను విశ్వసించేవాడిని నేనే. ఈ విషయంలో మీరుసాక్షిగా ఉండండి. చూడండి. వారు రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఎలాంటి మహత్యమును కోరలేదు. ముందుగా కేవలం వారు పరిచయం వలనే విశ్వసించారు. గుర్తుంచు కొనుము. అవగాహన లేని వారే మహత్యములను ఆకాంక్షిస్తుంటారు.

బాల్య మిత్రులెవరైతే ఉంటారో వారికి వారి బాల్య స్థితిగతులే ఒక గొప్ప మహత్యంను పోలి ఉంటాయి. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి చాలా పెద్ద పెద్ద బాధలను అనుభవించారు. రకరకాల సమస్యలు, కష్టాలను , దు:ఖాలను ఎదుర్కొన్నారు. కాని అందరి కంటే ఎక్కువ వారే బాధించబడ్డారు. వారే అందరి కంటే ఎక్కువ హింసించ బడ్డారు. అదే విధముగా ప్రవక్తుత్వ పీఠంపై అందరి కంటే ముందుగా వారినే కూర్చోబెట్టారు. " అల్లాహ్ తాలా ఇక్కడ కూడ వారికి బహుమానంతో అనుగ్రహించాడు. పరలోకంలో స్వర్గము ఉన్నదే. "వారు ఆ వ్యాపారంలో రోజయంతయు తిరిగేస్థితి ఎక్కడా? ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అందరి కంటే ముందుగానే వారిని ఖలీఫాగా ఎన్నుకోబడు స్థితి ఎక్కడా?. " (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 78-79)

మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " మానవులు రెండు రకాలుగా ఉంటారు. ఒకరు సద్గుణాలు గలవారు. వారు ముందుగానే ఆమోదిస్తుంటారు. వీరు చాలా దూరదృష్టి గలవారు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తలా అన్హు కూడ వీరి కోవకు చెందినవారే. మరొకరు తెలివి తక్కువారు. వారితలపై పిడుగు పడితేనే మేల్కొంటారు. " (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 261) అనగా ఏదేని కష్టానికి గురైనప్పుడు లేదా శిక్షించబడుచున్నప్పుడు మాత్రమే వారు స్వీకరించాలా? వద్దా? అని ఆలోచిస్తుంటారు.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ముందుగా ఎవరు విశ్వసించారు? అనే అంశంపై కూడ చర్చ జరుగుతుంది.

పురుషులలో ముందుగా ఎవరు విశ్వసించారు హజ్రత్ అబూబకర్ రజి లేదా హజ్రత్ అలీ రజి, హజ్రత్ జైద్ బిన్ హారిస రజి అనే అంశంపై చరిత్ర కారుల దృష్టిలో భిన్నాభిప్రాయాలు గలవు. (సుబులుల్ హుదా వర్రిషాద్ సంపుటి 2, పుట 300-304, అల్ బాబుస్సాని ఫి ఇస్లామి ఖదీజా వ అలీ వ జైద్ వ అబీ బకర్... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 1993)( తారీఖే తబ్రీ సంపుటి 1, తారీఖ్ మా ఖబలల్ హిజ్రతు పుట 537-540, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

కొందరు ఈ అంశంలో ఈ ఫలితాన్ని తెల్పుతుంటారు. పిల్లలలో హజ్రత్ అలీ రజి, పెద్దలలో హజ్రత్ అబూబకర్ రజి మరియు సేవకులలో హజ్రత్ జైద్ రజిలు విశ్వసించారు. ఈ క్రమంలోనే అల్లామా అహ్మద్ బిన్ అబ్దుల్లాహ్ ఆ కథనాలను విడమర్చుతూ ఇలా వ్రాసారు: అందరి కంటే ముందుగా హజ్రత్ ఖదీజా రజి బిన్త్ ఖువైలద్ ఇస్లాంను స్వీకరించారు. పురుషులలో అందరికంటే ముందుగా హజ్రత్ అలీ రజి ఇస్లాంను స్వీకరించారు. అప్పటి వరకు వారు బాల్యంలోనే ఉన్నారు. వారి వయస్సును గూర్చి గతంలోనే చర్చ జరిగింది. వారి వయస్సు 10 సంవత్సరాలు. వారు తమ ఇస్లాంను గూర్చి గోప్యంగా ఉంచారు. ఆ తరువాత అరబ్‌లోని యువకులలో మొదట ఇస్లాంను స్వీకరించినది మరియు తన ఇస్లాంను బహిరంగముగా ప్రకటించినది హజ్రత్ అబూబకర్ బిన్ అబూ ఖుహాఫ రజిగారు. అదే విధముగా స్వతంత్ర బానిసలలో ముందుగా హజ్రత్ జైద్ బిన్ హారిస రజి లు ఉన్నారు. ఇది ఏకీభవించిన అంశం. ఈ అంశంలో ఎలాంటి విభేదాలు లేవు.

(అర్రియాజ్ అన్నజ్రతు ఫి మనాకిబుల్ అష్రతు సంపుటి 1, పుట 89, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2014)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ చర్చను ప్రసావించుతూ ఇలా తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రవక్తుత్వ ప్రచారంను ప్రారంభించిన తరువాత అందరి కంటే ముందుగా హజ్రత్ ఖదీజ రజి విశ్వసించారు. వారు ఒక్క క్షణం కూడ ఆలోచించలేదు. హజ్రత్ ఖదీజా రజి తరువాత పురుషులలో అందరి కంటే ముందుగా విశ్వసించిన వారిని గూర్చి రచయితలలో భిన్నాభిప్రాయాలు గలవు. కొందరు హజ్రత్ అబూబకర్ అబ్దుల్లాహ్ బిన్ అబీ ఖుహాఫా రజి పేరును ప్రస్తావించగా, మరికొందరు హజ్రత్ అలీ రజి లేదా జైద్ బిన్ హారిస రజి పేరును ప్రస్తావించారు. కాని వారు రజిఇలా వ్రాసారు: మన దృష్టిలో ఈ వివాదం అర్థరహితమైనది. హజ్రత్ అలీ రజి మరియు హజ్రత్ జైద్ బిన్ హారిస రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యులే. హుజూర్ (స) పిల్లల వలే ఇంట్లో ఉండేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలపడమే ఆలస్యం వారు విశ్వసించడం సాధారణం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన విషయాన్ని వారు పిల్లల వలే ఆలకించేవారు. కావున ఆ సమయంలో కూడ వారు పిల్లల వలే ఆ విషయాన్ని విని ఉండవచ్చును. మరల వారు రజి ఇలా వ్రాసారు: ఆ ఇరువురు పిల్లలను ప్రక్కకు పెట్టినచో హజ్రత్ అబూబకర్ రజి అందరికి ఆమోదయోగ్యముగానే విశ్వసించువారిలో మొదటి వారు. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఉండే ప్రముఖ కవి హస్సాన్ బిన్ సాబిత్ అన్సారి రజి హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి ఈ విధముగా వ్రాసారు.

اِذَا تَذَكَّرْتَ شَجْوًا مِنْ اَخِیْ ثِقَةٍ     فَاذْكُرْ اَخَاكَ اَبَابَكْرٍ بِمَا فَعَلَا
خَیْرَ الْبَرِیَّةِ اَتْقَاهَا وَ اَعْدَلَهَا     بَعْدَ النَّبِیِّ وَ اَوْفَاهَا بِمَا حَمَلَا
اَلثَّانِیَ التَّالِیَ الْمَحْمُوْدَ مَشْهَدُهٗ     وَاَوَّلَ النَّاسِ مِنْهُمْ صَدَّقَ الرُّسُلَا

అనగా: ఎప్పుడైన నీ మనస్సులో ఏదేని బాధతప్త సమయంలో నీకు ఏ సోదరుడైన గుర్తుకు వచ్చినచో ఆ సమయంలో నీవు నీ సోదరుడు అబూబకర్ రజిను గుర్తుచేసుకో, వారి విశిష్టతల వలన వారు గుర్తించబడుతారు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రజలందరిలో ఎక్కువ నిష్టాపరులు, న్యాయబద్ధత గల వ్యక్తులు, తాను తీసుకున్న బాధ్యలను ఇతరులందరి కంటే ఎక్కువగా నెరవేర్చువారు. హాం అతడే ఆ అబూబకర్ రజి సూర్ అనే గుహలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నటు వంటి రెండవ వ్యక్తి. వారు తమను తాము హుజూర్ (స) కొరకు పూర్తి స్థాయిలో అర్పించుకున్నారు. వారు ఏ పనిని చేపట్టిన

చాలా అందముగా పూర్తి చేసేవారు. పైగా వారు రసూలుల్లాహ్ (స)పై అందరి కంటే ముందుగా విశ్వసించినవారు.

హజ్రత్ అబూబకర్ రజి తమ మంచి తనం వలన తమ సద్గుణాల వలన ఖురైష్‌లలో చాలా గౌరవ మర్యాదలను కల్గియున్నారు. ఇస్లాంను స్వీకరించినందున కూడ వారికి మరే ఇతర అనుచరునికి లభించని గొప్ప స్థానం లభించినది. హజ్రత్ అబూబకర్ రజి ఒక క్షణం కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటనను అనుమానించలేదు. వినడంతోనే స్వీకరించారు. ఆ తరువాత వారు తమ పూర్తి శ్రద్ధను తమ ప్రాణాలను, సంపదను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుక వచ్చిన ధర్మం కొరకు అంకితం చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులలో అబూబకర్ రజిను చాలా ఎక్కువగా ఇష్టపడేవారు. హుజూర్ (స) పరమపదించిన తరువాత వారు రజి హుజూర్ (స) మొదటి ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. తమ ఖిలాఫత్ కాలంలో కూడ వారు అసాధారణమైన ప్రావీణ్యతలను ప్రదర్శించారు. హజ్రత్ అబూబకర్ రజిను గూర్చి యూరప్‌కు చెందిన చాలా ప్రముఖ విమర్శకులు రచయిత స్రెపెంజర్ ఈ విధముగా వ్రాసారు: అబూబకర్ ఇస్లాం ప్రారంభ కాలంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించడం అనేది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మోసపోవచ్చును కాని ఏ మాత్రం మోసం చేసేవారు కాదనుటకు గొప్ప నిదర్శనం. పైగా హుజూర్ (స) స్వచ్ఛమైన మనస్సుతో తమను తాము దేవుని ప్రవక్త అని బలంగా నమ్మేవారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా వ్రాసారు: స్రెపెంజర్ అభిమతాన్ని సర్ విలియం ముయూర్ కూడ ఏకీభవించారు. (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 121-122)

హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాం ప్రచారం మరియు దాని ఫలితముగా ఎలాంటి ఇబ్బందులకు గురైనారు అనే ఆంశంను గూర్చి ఉసదుల్ ఘాబాలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఇస్లాం ప్రారంభ కాలంలో వారు రజి అందరి కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత వారి రజి పట్ల అనగా హజ్రత్ అబూబకర్ రజి పట్ల ఉన్నటు వంటి అభిమానం వలన వారి చేతిపై మరొక బృందం బైఅత్ చేసింది. అష్ర ముభష్షిరాలోని 5 గురు అనుచరులు కూడ హజ్రత్ అబూబకర్ రజి చేతిపై బైఅత్ చేశారు. (సేకరణ: ఉసదుల్ ఘాబా, పి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 205, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003).

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రచారం వలన హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ , హజ్రత్ జుబైర్ బిన్ అవామ్, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ లు ఇస్లాంను స్వీకరించారు. (సీరత్ ఇబ్నే హష్షామ్, సంపుటి 1, పుట 166. జికర్ మన్ అస్లమ మిన్ స్సహాబతి బి దఅవతు అబూబకర్ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2008).

ఈ ఆంశంను గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి తమ పుస్తకం సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) లో ఈవిధముగా వ్రాసారు: “ హజ్రత్ ఖదీజా రజి, హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ అలీ రజి, మరియు హజ్రత్ జైద్ బిన్ హారిస రజి తరువాత ఇస్లాంను స్వీకరించిన వారిలో 5గురు వ్యక్తులు హజ్రత్ అబూబకర్ రజి ప్రచారం వలన ఇస్లాంను స్వీకరించారు. వారందరు ఇస్లాం చరిత్రలోనే ప్రముఖ మరియు అత్యున్నత స్థాయిని కల్గిన అనుచరులుగా కీర్తించబడ్డారు. వారు మహోన్నత అనుచరులుగా పరిగణించబడ్డారు. వారి పేర్లు ఈ విధముగా గలవు. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి రజి వీరు బనూ ఉమయ్యా వంశానికి చెందినవారు. ఇస్లాంను స్వీకరించునాటికి వీరి వయస్సు 30 సంవత్సరాలు. హజ్రత్ ఉమర్ రజి తరువాత వారు రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడవ ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. హజ్రత్ ఉస్మాన్ రజి చాలా బిఢియస్తులు. విధేయత గలవారు, మృదు స్వభావికులు, దానకర్త, సంపన్నులు. వారు ఎన్నో సందర్భాలలో ఇస్లాం కొరకు చాలా ఆర్థికపరమైన సహాయాన్ని అందించారు. హజ్రత్ ఉస్మాన్ రజి పట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఉన్నటు వంటి ప్రేమాభిమానాలు ఈ విషయం ద్వారానే అర్థం చేసుకోవచ్చును. అనగా హుజూర్ (స) వారికి ఒకరి తరువాత మరొకరిగా తమ ఇరువురు కుమార్తెలను ఇచ్చి వివాహం చేశారు. ఆ కారణం చేతనే వారిని జున్నూరైయిన్ అని పిలుస్తారు.

రెండవ అనుచరుడు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్. వీరు బనూ జుహైరహ్ వంశానికి చెందినవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తల్లి గారు కూడ ఈ వంశానికి చెందినవారే. చాలా తెలివి గలవారు, చాలా తీర్చిదిద్దబడిన స్వభావం గలవారు. హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ వీరి నాయకత్వంలో నే ఎన్నుకోబడింది. ఇస్లాంను స్వీకరించునాటికి వీరికి 30 సంవత్సరాలు గలవు. వీరు ఉస్మాన్ రజి కాలంలో మృతి చెందారు.

మూడవ అనుచరుడు సఅద్ బిన్ అబీ వఖాస్ రజి. వీరు పూర్తి నవయవ్వనంలో ఉన్నప్పుడు ఇస్లాంను స్వీకరించారు. అనగా ఇస్లాంను స్వీకరించు నాటికి వీరికి 19 సంవత్సరాల వయస్సు గలదు. వీరు కూడ బనూ జుహైరహ్ వంశానికి చెందినవారే. చాలా ధైర్యశాలి, ధీరుడు. హజ్రత్ ఉమర్ రజి కాలంలో వీరి నాయకత్వంలోనే ఇరాక్ జయించబడింది. వీరు అమీరే ముఆవియా రజి కాలంలో మృతి చెందారు.

నాలుగవ అనుచరుడు జుబైర్ బిన్ అవామ్ రజి. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త కుమారుడు. అనగా సఫియా బిన్త్ అబ్దుల్ ముత్తల్లిబ్ కుమారుడు. ఆ తరువాత వారు హజ్రత్ అబూబకర్ రజి అల్లుడైనారు. వీరు బనూ అసద్ వంశానికి చెందినవారు. వీరు 15 సంవత్సరాల వయస్సులో ఇస్లాంను స్వీకరించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జుబైర్ రజికు ఖందఖ్ యుద్ధ సమయంలో ఒక ప్రత్యేక బాధ్యతను నెరవేర్చడం వలన వారికి శిష్యుడు అనే బిరుధును ఇచ్చారు. జుబైర్ రజి హజ్రత్ అలీ రజి కాలంలో జమల్ యుద్ధం లో అమరులైనారు.

5వ అనుచరులు తల్హా బిన్ ఉబైదుల్లాహ్. హజ్రత్ అబూబకర్ రజి వంశానికి అనగా బనూ తైమీమ్ తెగకు చెందినవారు. ఆ సమయంలో వీరు నిండు యవ్వన దశలో ఉన్నారు. తల్హా కూడ ఇస్లాం కొరకు ప్రత్యేక అంకిత భావంనుకల్గి ఉండేవారు. హజ్రత్ అలీ రజి కాలంలో జమల్ యుద్ధంలో వీరు అమరులైనారు.

ఈ 5గురు అనుచరులు కూడ అష్ర ముభష్షిరాకు చెందిన వారే. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ శుభప్రదమైన నోటితో స్వర్గం లభిస్తుందని శుభవార్తను అందించిన 10 మంది అనుచరులలో ఈ 5గురు కూడ ఉన్నారు. వీరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేక మరియు సలహా దారులుగా పరిగణించబడేవారు. ” (సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) పుట 122-123).

మక్కాకు చెందిన అవిశ్వాసులు ఇస్లాంను స్వీకరించువారిపై రకరకాల దౌర్జన్యాలు చేసేవారు. కేవలం బలహీనులు, బానిసలు కాకుండా ముసల్మానులందరు వారి దౌర్జన్యానికి, దురాగతాలకు బలైనారు. చివరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి లు కూడ అన్యారాధుల దౌర్జన్యాల నుండి సురక్షితముగా లేకుండా పోయారు. వారిని కూడ అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజిలను కూడ అనేక రకాలుగా హింసించినట్లు, బాధించినట్లు చరిత్ర సాక్ష్యనిస్తుంది. ఈ క్రమంలోనే సీరత్ హల్బియాలో ఒక ఘటన పొందుపర్చబడింది. హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ తల్హా రజి లు తమ ఇస్లాంను బహిర్గతం చేయగా నౌఫిల్ బిన్ అదవియ్యా ఆ ఇరువురిని పట్టుకున్నారు. ఇతడు ఖురైష్‌ల సింహంగా పేరుపొందాడు. అతడు వీరు ఇద్దరిని ఒకే త్రాడుతో కట్టివేశాడు. వారి తెగవారైన బనూ తైమీమ్ వారు కూడ వారిని కాపాడలేక పోయారు. ఈ కారణం చేతనే హజ్రత్ అబూబకర్ రజి మరియు హజ్రత్ తల్హా రజిను ఖరినైన్ అని పిలుస్తారు. అనగా ఇద్దరు కలసికట్టబడ్డారు. నౌఫిల్ బిన్ అదవియ్యా దుష్టత్వం మరియు దౌర్జన్యం వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేసేవారు. అల్లాహుమ్మక్‌ఫినా షర్రబ్‌నిల్ అదదియ్యతి అనగా ఓ అల్లాహ్ ! ఇబ్నే అదవియ్య దుష్టత్వముల నుండి కాపాడుటకు మాకు నీవే చాలును. (సీరత్ హలబియ్య సంపుటి 1, పుట 395, బాబ్ జికర్ అవ్వలున్నాస్ ఈమనన్ బిహి సల్లల్లాహు అలైహి వసల్లం, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

ఉర్వా బిన్ జుబైర్ రజి ఇలా తెలిపారు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ ఆస్ రజిను ఇలా అడిగారు. అన్యారాధులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వ్యవహరించిన దుష్టత్వమును గూర్చి తెల్పుము. అందుకు వారు ఇలా తెలిపారు: ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాబాకు చెందిన హతీమ్‌లో నమాజ్ సల్పుచున్నారు. ఉఖ్బా బిన్ ఉబై ముఅయితా వచ్చాడు. అతడు తన వస్త్రమును హుజూర్ (స) మెడకు చుట్టి, గొంతు నులుమసాగాడు. అంతలోనే

హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ తాలా అన్‌హు అక్కడికి చేరుకొని, వారు ఉక్బా భుజాన్ని పట్టుకొని ప్రక్కకు నెట్టివేశారు. ఆపై అక్కడి నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీసుకవెళ్ళారు. ఆపై ఇలా అన్నారు. అ తఖ్‌తులూన రజులన్ ఇన్ యఖూల రబ్బియల్లాహు (అల్ మోమిన్: 29) నా దేవుడు అల్లాహ్ అని ప్రకటించుకునే వ్యక్తిని మీరు చంపాలనుకుంటున్నారా? . (సహీ బుఖారిచ కితాబుల్ మనాకిబిల్ అన్‌సార్ బాబ్ మాలఖీ అన్నబియు సల్లల్లాహు అలైహి వసల్లం వ అన్‌హాబహు మినల్ ముష్రికీన బిమక్కత హదీస్ 3856)

మరొక కథనములో ఈ విధముగా గలదు: ఒకసారి అన్యారాధులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అడిగారు. నీవు మా ఆరాధకులను గూర్చి ఈ విధముగా మాట్లాడడం లేదా?. అందుకు హుజూర్ (స) అవును అనలేదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) చుట్టు ముట్టారు. ఆ సమయంలో ఎవరో ఒకరు మీ స్నేహితుడిని కాపాడుకో అని హజ్రత్ అబూబకర్ రజితో అన్నారు. హజ్రత్ అబూబకర్ రజి బయలుదేరి మస్జిద్ హరామ్‌కు చేరుకున్నారు. వారు రజి చేరుకునే సరికి ప్రజలందరు హుజూర్ (స) చుట్టు గుమికూడి ఉన్నారు. హజ్రత్ అబూబకర్ రజి వారిని ఉద్దేశించి ఇలా అన్నారు. మీకు చెడు జరుగుగాకా!. అ తఖ్‌తులూన రజులన్ అన్ య్యఖూల రబ్బియల్లాహు వఖద్ జాఅ కుం బిల్ బయ్యినాతి మిన్ రబ్బికుం (మోమిన్: 29) నా దేవుడు అల్లాహ్ అని ప్రకటించినంత మాత్రమున మీరు ఆ వ్యక్తిని హతమార్చుతారా? నిజానికి అతడు మీ దైవం నుండి మీ వద్దకు స్పష్టమైన సంకేతాలను తీసుకొని వచ్చాడు. అప్పుడు వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వదిలి హజ్రత్ అబూబకర్ రజిను పట్టుకొని చాలా దారుణంగా కొట్టారు. హజ్రత్ అబూబకర్ రజి కుమార్తె హజ్రత్ అస్మా రజి ఇలా తెలిపారు: వారు రజి ఏ స్థితిలో మా ఇంటికి వచ్చారనగా, వారు చేతిని తమ తలపై పెట్టినచో అక్కడి వెంట్రుకలన్ని ఊడి వచ్చేవి. వారు ఇలా అనేవారు. తబారక్‌త యా జుల్ జలాల్ వల్ ఇక్రాం గౌరవం, వైభవం గలవాడా! నీవు శుభప్రదమైనవాడవు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తలను మరియు హుజూర్ (స) వెంట్రుకలను చాలా బలంగా లాగడం వలన వారి శుభప్రదమైన వెంట్రుకలు క్రిందపడిపోయేవి. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి వారిని కాపాడడం కోసం వచ్చారు. ఆపై ఇలా అన్నారు. అ తఖ్‌తులూన రజులన్ అన్‌య్యఖూల రబ్బియల్లాహు (మోమిన్ :29) ఒక వ్యక్తి నా దేవుడు అల్లాహ్ అని ప్రకటించుకున్నంత మాత్రమున మీరు ఆ వ్యక్తిని హతమార్చుతారా? ఆ వ్యక్తి నా దేవుడు అల్లాహ్ అని ప్రకటించుకున్నంత మాత్రమున మీరు ఆ వ్యక్తిని హతమార్చుతారా?. హజ్రత్ అబూబకర్ రజి కూడ ఏడ్వసాగారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ అబూబకర్ ! వారిని వదిలి పెట్టుము. ఎవరి చేతులలో నా ప్రాణమున్నదో అతని సాక్షిగా తెల్పుచున్నాను. నేను వారి వైపు పంపబడ్డాను. కావున నేను అంకితమైపోతాను. అప్పుడు వారు అనగా అవిశ్వాసులు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను వదిలిపెట్టారు. (సీరత్ హలబియ్య సంపుటి 1, పుట 417, బాబ్ ఇస్తఖ్ఫాఉ సల్లల్లాహు అలైహి వసల్లం వ అస్‌హాబిహి దారుల్ అర్కమ్ బిన్ అబీ అర్కమ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002)

హజ్రత్ అలీ రజి ఒకసారి ప్రజలను అడిగారు. ఓ ప్రజలారా! ప్రజలలో అందరి కంటే ఎక్కువ ధైర్యవంతుడు ఎవరు?. అందుకు ప్రజలు ఓ అమీరుల్ మోమినీన్ మీరే అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ అలీ రజి ఇలా తెలిపారు. నా విషయానికి వచ్చినచో నాతో పాటు ఎవరు తలపడినా నేను వారితో న్యాయంగా నడుచుకున్నాను. అనగా అతనిని హతమార్చాను. కాని అందరి కంటే ఎక్కువ ధైర్యవంతుడు అబూబకర్ రజి.

మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు బదర్ రోజున ఒక గుడారం వేశాము. ఆ తరువాత మేము ప్రశ్నించుకున్నాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు అన్యారాధులు చేరకుండా ఎవరు కాపాలగా ఉంటారు? అని. అల్లాహ్ ప్రమాణం! హజ్రత్ అబూబకర్ రజి కాకుండా మరెవరు కూడ హుజూర్ (స) వద్దకు చేరుకోలేదు. వారు తమ ఖడ్గమును చేత పట్టుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కాపాలగా నిలబడ్డారు. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఏ అన్యారాధుడు చేరకూడదని, ఒకవేళ చేరుకొనుటకు ప్రయత్నించినచో ముందుగా హజ్రత్ అబూబకర్ రజితో పోటి పడవలసి వచ్చును. కావున వారే అందరి కంటే ఎక్కువ ధైర్యవంతులు.

హజ్రత్ అలీ రజి మరల ఇలా తెలిపారు. ఒకసారి జరిగిన సంఘటన. ఖురైష్‌లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పట్టుకొని ఉండగా నేను చూశాను. ఒకరు వారిపై తన కోపాన్ని చూపుతున్నారు. మరొకరు హుజూర్ (స)ను బాధిస్తున్నాడు. నీవు దైవాలన్నింటిని ఒకే దైవంగా మార్చివేశావా? అని మరొకరు ప్రశ్నించసాగాడు. అల్లాహ్ ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఎవరు వచ్చినా కూడ వారిని హజ్రత్ అబూబకర్ రజి కొట్టి పంపించేవారు. కొందరిని గట్టిగా హెచ్చరిస్తూ అక్కడి నుండి పంపించేవారు. ఆపై మీరు నాశనమగుదురు గాకా! అ తఖ్‌తులూన రజులన్ అన్ య్యఖూల రబ్బి యల్లాహు (మోమిన్: 29) నా దేవుడు అల్లాహ్ అని ప్రకటించు ఒక వ్యక్తిని మీరు హతమార్చుతారా? అని అడిగారు. ఆ తరువాత హజ్రత్ అలీ రజి తమ దుప్పటిని జరిపి ఎంతగా ఏడ్చారనగా, వారి గడ్డం తడిసిపోయింది. మరల ఇలా అన్నారు. ఫిర్‌ఔన్ కాలపు విశ్వాసులు గొప్పవారా? లేక హజ్రత్ అబూబకర్ రజివా?. హజ్రత్ అలీ రజి ఫిర్‌ఔన్ కాలపు విశ్వాసులని ఎందుకు ప్రస్తావించారనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ సూక్తి ఫిర్‌ఔన్ వంశానికి చెందిన ఒక వ్యక్తిని ఉద్దేశించి సూచినట్లు గలదు. అనగా ఆ వ్యక్తి తన విశ్వాసాన్ని గోప్యంగా ఉంచుకున్నాడు. ఆ వ్యక్తి ఫిర్‌ఔన్ ఆస్థానంలో అ తఖ్‌తులూన రజులన్ అన్ య్యఖూల రబ్బి యల్లాహు అని పలుకగా సభికులందరు మౌనంగా ఉండిపోయారు. హజ్రత్ అలీ రజి ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! హజ్రత్ అబూబకర్ రజి ఒక క్షణం, ఫిర్‌ఔన్ వంశస్తుల భూమండలానికి సరిపడు సత్కార్యములన్నిటి కంటే చాలా గొప్పవి. ఎందుకనగా ఆ వ్యక్తి తన విశ్వాసాన్ని గోప్యముగా దాచుకున్నాడు. కాని ఈ వ్యక్తి అనగా హజ్రత్ అబూబకర్ రజి తన విశ్వాసాన్ని ప్రకటించారు. (అబూబకర్ అసిద్దీఖ్ ..... పుట 38, దార్ ఇబ్నే కసీర్ బెహరూత్ 2003).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా తెలిపారు: మనం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత ఘట్టాను చూసినచో హుజూర్ (స) వాగ్దానం ఒక వాస్తవరూపకంగా మనకు కనిపిస్తుంది. మనకు అడుగడుగునా ఇలాంటి ఘటనలు కనిపిస్తుంటాయి. అవి హుజూర్ (స) కు మానవ జాతి పట్ల గల వైభవంతమైన ప్రేమాభిమానలు, కరుణలకు నిదర్శనం. ఈ క్రమంలోనే హుజూర్ (స) ఏకేశ్వరుడి సందేశాన్ని చేరవేయడం కోసం సంవత్సరాలకు సంవత్సరాలు బాధలను అనుభవించారు. వాటి హద్దులను కూడ ఊహించలేము. ఒకసారి ఖాన కాఅబలో అవిశ్వాసులు హుజూర్ (స) మెడలో ఒక పట్టా వేసి ఎంతగా లాగినారనగా హుజూర్ (స) కన్నులు ఎరుపు రంగులోకి మారి బయటికి రాసాగాయి. హజ్రత్ అబూబకర్ రజి వినడంతోనే పరుగెత్తుకుంటూ వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ బాధలో చూసి వారు రజి కన్నీరు మున్నీరైనారు. వారు రజి ఆ అవిశ్వాసులను అక్కడి నుండి దూరం చేస్తూ ఇలా అన్నారు. దేవునికి భయపడండి. ఒక వ్యక్తి తన దేవుడు అల్లాహ్ అని ప్రకటన చేసుకున్నంత మాత్రమునా మీరు ఆ వ్యక్తిని హతమార్చుతారా?. (తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 63-64)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: ఒకసారి కొందరు శత్రువులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా ఉండడం చూసి హుజూర్ (స) మెడలో పట్టా వేసి మెలికలు పెట్టసాగారు. హుజూర్ (స) ప్రాణాలు పోయే స్థితిలో ఉండగా దైవికముగా అక్కడికి హజ్రత్ అబూబకర్ రజి చేరుకొని వారి ఆ ఇబ్బంది నుండి విడిపించారు. అప్పుడు ఆ అవిశ్వాసులు అబూబకర్ రజిను ఎంతగా కొట్టారనగా వారు స్పృహతప్పి నేలపై పడిపోయారు. (చష్మయే మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 257-258).

హజ్రత్ అబూబకర్ రజి బానిసలను విడిపించు విషయంను గూర్చి ఒక కథనము గలదు. హజ్రత్ అబూబకర్ రజి ఇస్లాంను స్వీకరించిన సమయంలో వారి వద్ద 40వేల దిర్హలు ఉండేవి. వారు రజి వాటిని దైవ మార్గంలో ఖర్చు చేశారు. అల్లాహ్‌ను ఎంచుకున్నందున బాధించడే ఆ 7గురు వ్యక్తులను విడిపించుటకు కూడఖర్చు చేశారు. వారు రజి హజ్రత్ బిలాల్ రజి, ఆమిర్ బిన్ ఫుహైరహ్‌రజి, జినరహ్ , నహ్‌దియ్య మరియు వారి కుమార్తే, బని ముఅవమ్మిల్ బానిసరాలు మరియు ఉమ్మే ఉబైస్‌లను విడిపించారు. (అల్ అసబాతు ఫిత్తమిజీ స్సహాబ సంపుటి 3, పుట 247, అబ్దుల్లాహ్ బిన్ ఉస్మాన్ , దారుల్ ఫికర్ బెహరూత్ 2001)

హజ్రత్ బిలాల్ రజి బనూ జుమహ్ బానిసగా ఉండేవారు. మరియు ఉమయ్య బిన్ ఖలఫ్ వారిని చాలా బాధించేవాడు. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి1, పుట283, బిలాల్ బిన్ రిబాహ్ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003)

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ బిలాల్ రజి విశ్వసించిన తరువాత హజ్రత్ బిలాల్ రజిను వారి యజమాని పట్టుకొని భూమిపై పడుకోబెట్టి వారిపై మొన తేలిన రాళ్ళను లేదా ఆవు వ్యర్థాలను వేసి లాత్ మరియు ఉజ్జాయే నీ దేవుడు అని స్వీకరించుము అని బాధించేవారు. కాని వారు రజి మాత్రం ఉహద్ ఉహద్ అని అనేవారు. హజ్రత్ అబూబకర్ రజి ఆయా అన్యారాధులతో ఎప్పటి వరకు మీరు ఈ వ్యక్తిని ఇలా శిక్షిస్తుంటారు అని అడిగేవారు. కథకుడు మరల ఇలా తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి హజ్రత్ బిలాల్ రజిను 7 ఔకియాలకు కొనుగోలు చేసి వారికి స్వతంత్రమును కల్పించారు. అనగా 40 దిర్హములు అయితే ఒక ఔకియా. అనగా 240 దిర్హములకు కొనుగోలు చేశారు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి ఈ ఘటనను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ అబూబకర్ ! నన్ను కూడ ఈ సత్కార్యములో భాగస్వామిని చేయ్యుము. హజ్రత్ అబూబకర్ రజి ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ ! నేను వారిని విడపించాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 175, బిలాల్ బిన్ రిబాహ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012)( లుఘతుల్ హదీస్ సంపుటి 1, పుట 82, నుఅమాని కుతుబ్ ఖానా లాహోర్)

హజ్రత్ ఆమిర్ బిన్ ఫహీర రజి ఒక నల్లజాతి బానిస. వారు రజి తుఫైల్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ సఖబర్ బానిస గా ఉండేవారు. వారి తల్లి తరుపున హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా గారికి సోదరుడు అవుతారు. హజ్రత్ ఆమిర్ రజి కూడ ప్రారంభంలో ఇస్లాంను స్వీకరించు వారిలో ఒకరు. వారు రజి కూడ దైవ మార్గంలో బాధలను అనుభవించారు. హజ్రత్ అబూబకర్ రజి వారిని కూడ కొనుగోలు చేసి విడిపించారు. (ఉసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 31, ఆమిర్ బిన్ ఫహీర, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ 2003)

హజ్రత్ జిన్నిర రోమి కూడ ప్రారంభ కాలంలో ఇస్లాంను స్వీకరించిన మహిళలో ఒకరు. వారు ప్రారంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించారు. అన్యారాధులు వారి రజిని కూడ బాధించారు. ఇలా అనేవారు. వారు రజి బనూ మఖ్జూమ్ తెగకు చెందిన బానిసరాలు. అబూజహల్ వారి రజిని బాధించేవాడు. మరికొన్ని కథనాలలో వారు బనూఅబ్దుద్దార్ బానిసరాలని కూడ గలదు. వారి ఇస్లాంను స్వీకరించిన ప్రారంభ కాలంలో వారి చూపు పోయింది. అందుకు అన్యారాదులు ఇలా అన్నారు. లాత్ మరియు ఉజ్జా ఇరువురిని తిరస్కరించడం వలన ఆమే చూపు పోయింది అని అనసాగారు. అందుకు హజ్రత్ జినిరహ్ ఇలా అన్నారు. లాత్ మరియు ఉజ్జాకు ఎవరు ప్రార్థనలు చేస్తున్నారో వారికే తెలియదు. అలాంటప్పుడు అవి నా చూపును ఎలా తీసివేయగలవు, వాటికే సరిగా కనిపించదు. అని సమాధానం ఇచ్చారు. ఇది ఆకాశం నుండి జరిగింది. అల్లాహ్ అభిష్టం మేరకే నా చూపు పోయింది. నా అల్లాహ్ తిరిగి నాకు చూపు ప్రసాదించుటకు కూడ శక్తి మంతుడు. అన్యారాధులకు ఈ విధముగా సమాధానం ఇచ్చింది. మరుసటి రోజు ఉదయం అనగా వారు పడుకోని లేచి చూడగా, అల్లాహ్ తాలా వారి చూపును తిరిగి ఇచ్చివేశాడు. సరిగా కనిపించసాగింది. అందుకు ఖురైష్‌లు ఇలా అన్నారు. ఇది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మంత్రాల నేపంతో జరిగింది. హజ్రత్ అబూబకర్ రజి ఆమే బాధలను చూసినప్పుడు వారు రజి వారి రజిని కూడ కొనుగోలు చేసి విడిపించారు.

(ఉసదుల్ ఘాబా సంపుటి 6, పుట127, దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003)

ఈ ప్రస్తావన ఇక ముందు కూడకొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్. స్వేచ్ఛ కల్పించు కథనాలు మరి కొన్ని గలవు.

---

2018 నాటి అమెరికా మరియు గోయిటేమాలా పర్యటనలో హుజూర్ అన్వర్ అమెరికాకు చెందిన నాయబ్ అమీర్ గౌ॥ యూనుస్ గారిని మజ్లిస్ అన్సారుల్లాహ్ యు. ఎస్. ఏ తో ఇలా తెలిపారు: "ఆలస్యం అయినచో దుఆల కోసం ఎక్కువ సమయం లభిస్తుంది అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపారు. కావున దుఆలు చేస్తుండండి. ఆందోళన చెందవలసిన అవసరం లేదు"

(జల్సా సాలాన ఉపన్యాసం)

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.

లఖద్ జాఅ కుం రసూలున్ మిన్ అన్ఫుసికుం అజీజున్ అలైహి మా అనిత్తుం హరీసున్ అలైకుం బిల్ మోమినీన రవూపు ర్రహీం.

నిశ్చయముగా మీలో నుండి మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చెను. మీరు భరించు బాధ వలన అతనికి చాలా కష్టము కల్గును. అతడు మీ మేలు కొరకు ఆశపడును. విశ్వాసుల కొరకు అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. (తౌబహ్: 128)

యా అయ్యు హల్లజీన ఆమనూ ఉస్తజీబూ లిల్లాహి వ లిర్రసూలీ ఇజా దఆకుం లిమా యుహీకుం.

ఓ విశ్వాసులారా! అల్లాహ్ మరియు అతని ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు. (అన్ఫాల్: 25).

ఖిలాఫత్ సే ముహబ్బత్ కి మిలి బర్కాత్ పుష్తోం తక్
ఇసి లుత్ఫ్ వ కరం కి హెూ సదా బర్సాత్ పుష్తోం తక్
ఖిలాఫత్ సే వఫాదారి బషర్త్ ఉస్తువారి హెూ
యహి హెూ హాసిల్ ఈమాం బహరే అవ్ఖాత్ పుష్తోం తక్
సదా నూర్ ఖిలాఫత్ సే మునవ్వర్ మేరి నసలేం
కిసీ లమ్హే జహాలత్ కి న ఆయే రాత్ పుష్తోం తక్

శ్రోతలారా! ఈ నాటి ఈ శుభప్రదమైన జల్సాలో "నూతన తరాల క్రమశిక్షణ మరియు ఖిలాఫత్ అహ్మదియ్య " అనే శీర్షికపై నేను ఉపన్యసిస్తున్నాను.

గౌరవనీయులారా! నేను ఇప్పుడు మీ ముందు చదివి వినిపించిన సూక్తులు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముస్లిం సమాజ సంస్కరణ మరియు క్రమశిక్షణకు అద్దం పడుతాయి. తమ అనుచరులందరు ఎల్లప్పుడు సన్మార్గములోనే నడవాలనే ఆకాంక్ష ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనస్సులో కదలాడుతూనే ఉండేది. ఈ క్రమంలో వారే వారు (స) ఇలా తెలిపారు:

మసలి వ మసలుకుం కమసలి రసులిన్ అవ్ ఖదనారన్ అనగా నా ఉదాహరణ ఒక మంట పెట్టిన వ్యక్తిని పోలి ఉంది. ఆ మంట ఫలితముగా చుట్టు ప్రక్కల వెలుగులు విరజిమ్మగా పురుగులు, కీటకాలు అందులో పడసాగాయి. నేను వాటిని నిలువరించడానికి ప్రయత్నిస్తున్నాను. కాని అవి ఆగకుండానే మంటలో పడిపోసాగాయి. నేను మీ నడుములను పట్టుకొని నరకం నుండి మిమ్ములను కాపాడుతున్నాను. ఆపై ఈ నరకం నుండి దూరంగా వెళ్ళిపోండని కూడ హెచ్చరిస్తున్నాను. కాని మీరు వినడం లేదు. అందులోనే పడిపోతున్నారు. (ముస్లిం కితాబుల్ ఫజాయిల్ బాబ్ సఖీతు సల్లల్లాహు అలైహి వసల్లం అలా ఉమ్మతి)

రెండవ సూక్తిలో ఈ విధముగా తెలియజేయడమైనది. హుజూర్ (స) ఆధ్యాత్మిక శక్తి మరియు క్రమ శిక్షణ వలన అనుచరులలో ఒక నూతన ఆధ్యాత్మిక జీవితం ప్రారంభమైనది. ఫలితముగా వారు ఆకాశ మార్గదర్శకానికి ప్రకాశించు నక్షత్రాలుగా మారిపోయారు. ఈ చివరి కాలంలో కూడ ఆయా అనుచరుల అడుగు జాడలోనే నడుచునట్టి ఒక సమాజ స్థాపన కోసం అల్లాహ్ తాలా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్‌ను అవతరింపజేశాడు. వారి ఆధ్యాత్మిక అనుగ్రహంను రాబోవు తరాల వారికి అందించడం కోసం అల్లాహ్ తాలా వారి మరణం తరువాత తన ద్వితీయ శక్తిని ప్రదర్శిస్తూ అహ్మదియ్య జమాఅత్‌లో తన వాగ్దానం మేరకు ప్రవక్తుత్వ నడవడికలో కొనసాగునట్టి ఒక గొప్ప ఖిలాఫత్ వ్యవస్థను ప్రారంభించాడు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రవక్త చేపట్టు పనులను గూర్చి చెప్పిన విధముగానే ఆయా పనులను మసీహ్ యొక్క ఖలీఫాలు ముందుకు తీసుకపోతుంటారు. ఈ విషయాన్నే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు:

"ప్రవక్త చేపట్టు పనులు ఈ విధముగా ఉండును. ప్రచారం చేయడం, అవిశ్వాసులను విశ్వాసులుగా తీర్చిదిద్దడం, విశ్వాసులకు ధర్మ శాస్త్రము నేర్పించడం, దైవాన్ని పొందుటకు అత్యంత సున్నితమైన విషయాలను నేర్పించడం.వారి మనస్సులను పవిత్ర చేయడం, కావున ఖలీఫాలు కూడ ఈ పనులనే చేస్తుంటారు." ( మన్సబే ఖిలాఫత్ పుట 12)

ఖలీఫాలు చేపట్టు పనులలో మనస్సును పవిత్రం చేయడం మరియు నూతన తరాల వారికి క్రమశిక్షణ నేర్పించడం చాలా ముఖ్యమైన, ప్రాధాన్యత సంతరించుకున్న పనులు. ఈ కార్యములను పూర్తి చేయడం కోసం వారు రాత్రింభవళ్ళు కష్టపడుతుంటారు, చాలా శ్రమిస్తారు, కృషి చేస్తారు. రాత్రి వేళలో మేలుకువగా ఉంటూ హజ్రత్ మసీహ్

మౌఫూద్ అలైహిస్సలాం గారి అమాయక సమాజీకులు ఎల్లప్పుడు విశ్వాసభరితంగా ఉండడం కోసం దుఆలు చేస్తుంటారు. వారు జమాఅత్ సభ్యుల కోసం బాధను కల్గియుంటారు. అనుక్షణం ఆ చింతన వారిలో కనిపిస్తుంటుంది. వారి ఆలోచనలు, ఆవేధనలు అన్ని జమాఅత్ సభ్యులకు విద్యా మరియు క్రమశిక్షణను నేర్పించడం వంటి వాటిని గూర్చి ఉంటాయి. కావున అహ్మదియ్య జమాఅత్ సభ్యులు ఈ శుభసందర్భమును పురస్కరించుకొని కృతజ్ఞతతో మోకరిల్లవలెను. అల్లాహ్ తాలా ఖిలాఫత్ వంటి ఒక గొప్ప అనుగ్రహాన్ని అందించినందుకు మానవుడు తన సర్వస్వంను అర్పిస్తూ దైవ మార్గంలో లీనమై పోవలెను. కాని అహ్మదియ్య జమాఅత్ సభ్యులు కాకుండా తమను తాము ముసల్మానులుగా భావించుకొను ఇతర ముసల్మానులందరు అహ్మదియ్య ముసల్మానులను ఇస్లాం పరిధిలో నుండి వెలివెస్తూ గర్విస్తుంటారు. వారికి మాత్రం ఇది చాలా చింతించు సమయం.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్‌హు ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలను కల్గియున్నవారు మరియు ఖిలాఫత్‌ను వ్యతిరేకించు వారి మధ్య ఉన్నటు వంటి వ్యత్యాసాన్ని గూర్చి ఇలా తెలిపారు:

"మీలో మరియు ఖిలాఫత్‌ను వ్యతిరేకించు వారిలో ఏదైన వ్యత్యాసం ఉన్నదా?. బాహ్యముగా ఎలాంటి వ్యత్యాసం లేదు. కాని చాలా పెద్ద వ్యత్యాసం ఉన్నది. అదేమనగా, మీ కోసం ఒక వ్యక్తి మీ గురించి బాధను కల్గియున్నాడు. మిమ్ములను ప్రేమించును, మీ బాధను తన బాధగా, మీ దు:ఖాన్ని తన దు:ఖముగా, మీ కష్టాన్ని తన కష్టముగా భావించి మీ కొరకు దేవుని సన్నిధిలో దుఆలు చేయును. కాని వారి కొరకు అలా ఎవరు లేరు. మీ కొరకు అతడు చింతించును, బాధపడును, మీ కొరకు దేవుని సన్నిధిలో ఆవేధపడును. కాని వారి కోసం ఎవరు లేరు. ఒకవేళ ఎవరైన అనారోగ్యమునకు గురైనచో వారికి మనశ్శాంతి ఉండదు. ఇలా వేలాది గాకుండా లక్షలాది అనారోగ్యులు ఉన్నటు వంటి వ్యక్తి పరిస్థితిని మీరు అర్థం చేసుకోగలరా?. కావున మీ స్వతంత్రతలో మీకు ఎలాంటి ఇబ్బంది లేదు. కాని మీ కోసం మీ లాంటి ఒక స్వతంత్రునిపై చాలా బాధ్యతలు ఉన్నాయి.

(బర్కాతే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 2, పుట 158)

జల్ రహా హై ఎక్ ఆలం దూప్ మే బే సాయాబః
షుకర్ మౌలా కే హమే యే సాయే రహ్మత్ మిలా

ఇంత గొప్ప ఖిలాఫత్ యొక్క అనుగ్రహం నుండి ప్రయోజనం పొందుతూ ఏ విధముగా మనం మనతో పాటు మన భావి తరాల వారికి శిక్షణను ఇవ్వగలము?. ఈ ప్రశ్న ప్రతి అహ్మదీయుని మనస్సులో ఎల్లప్పుడు కదలాడుతూనే ఉండాలి. మన ప్రియతమ ఖలీఫా సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు పదే పదే ఖిలాఫత్‌తో అనుసంధానం చేసుకోవడం వలన కలిగే లాభాలను, ఫలితముగా వారి బాధ్యతల వైపు జమాఅత్ సభ్యులకు శ్రద్ధను కల్పిస్తూ తమ ఒక సందేశంలో ఈ విధముగా తెలిపారు:

"ఒకవేళ ద్వితియ శక్తి లేకున్నచో ఇస్లాం ఎన్నడు అభివృద్ధి చెందేది కాదు. కావున ఈ ద్వితియ శక్తితో సంపూర్ణ స్వచ్ఛతతో, ప్రేమానురాగాలతో మరియు విధేయతతో కూడిన అభిమతాన్ని కల్గియుండండి. ఖిలాఫత్ యొక్క విధేయ భరిత ఆకాంక్షను ఎల్లప్పుడు కల్గి ఉండండి. అభిమానంలో కూడ ఎంతటి స్థాయిని కల్గి యుండవలెననగా, ఆ అభిమానంను మరేలాంటి బంధుత్వం కూడ తగ్గించునట్టు ఉండకూడదు. ఇమాంతో అనుసంధానమై ఉండడంలోనే అన్ని రకాల శుభములు గలవు. ఆ అనుసంధానమే మీ కొరకు అన్ని రకాల ఆపదలు, విపత్తుల నుండి కాపాడు నట్టి ఒక ఢాలుగా నిలుచును. ... కావున ఒకవేళ మీరు అభివృద్ధి చెంద దలచినచో, ప్రపంచంపై ఆధిక్యతను సాధించదలచినచో నేను మీకు చేయు హితబోధ ఏమిటనగా, మీరు ఖిలాఫత్‌తో అనుసంధానమై ఉండండి. ఈ దైవ త్రాడును గట్టిగా పట్టుకోండి. మన అభివృద్ధి అంతయు ఈ ఖిలాఫత్‌తోనే ముడిపడి యున్నది.

(అల్ ఫజల్ రబ్వా 30 మే 2003)

మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు:

"అల్లాహ్ తాలా మీకు ఖిలాఫత్ వంటి అనుగ్రహాన్ని అనుగ్రహించాడు. అది అన్ని రకాల అభివృద్ధికి ఒక శుభప్రదమైన మార్గము. ఈ దైవ త్రాడును గట్టిగా పట్టుకొనుము. అద్వైతం మరియు ఐకమత్య స్థాపన కొరకు మరియు విజయాలను సాధించడం కోసం ఖిలాఫత్ తో ఎల్లప్పుడు ముడిపడి ఉండండి. ఒక తరం తరువాత మరొక తరం ఆ తరువాత తరాలను కూడ ఖిలాఫత్‌తో ముడి పడి ఉండాలని సూచించండి. ఖిలాఫత్ ఉన్నతి మరియు అభివృద్ధి కొరకు ఎల్లప్పుడు కృషి చేస్తూ ఉండాలి. ఈ మార్గంలో ఎదురయ్యే అన్ని రకాల త్యాగాలకు కూడ సిద్ధముగా ఉండాలి."

(మష్అలే రాహ్ సంపుటి 5, పుట 32-33).

మరొక సందర్భములో హుజూర్ సభ్యులను ఉద్దేశిస్తూ ఇలా తెలిపారు:

"ఈ ఖిలాఫత్ అనుగ్రహమే జమాఅత్‌కు ప్రాణాదాయకం. కావున ఒకవేళ మీరు జీవితాన్ని కోరుకున్నచో అహ్మదియ్య ఖిలాఫత్‌తో స్వచ్ఛతతో, విధేయతతో మమేకమై ఉండండి. పూర్తి స్థాయిలో అనుసంధానమై పోవాలి. మీ ప్రతి ప్రగతి ఖిలాఫత్‌తో అనుసంధానమై ఉండడంలోనే గలదు. ఖిలాఫత్ ప్రీతియే మీ ప్రీతిగా, వర్తమాన ఖలీఫా అడుగుజాడలో మీ అడుగులు, వర్తమాన ఖలీఫా సంతోషమే మీ సంతోషముగా మారునట్టి స్థాయికి చేరుకోవాలి. (ఖాలిద్ మాస పత్రిక, రబ్వా సయ్యదినా తాహిర్ సంఖ్య మార్చి, ఎప్రిల్ 2004)

కావున మన బాధ్యత ఏమిటనగా, ఖిలాఫత్ యొక్క బహుమానంపై దేవునికి కృతజ్ఞతలు తెల్పుకుంటూ, ఆ అనుగ్రహపు యొక్క వైభవము, దాని సరైన అవగాహనను తమలో తమ పిల్లలలో పెంచుకోవాలి. అల్లాహ్ తాలా మనకు ఈ ఖిలాఫత్ యొక్క అనుగ్రహానికి కృతజ్ఞతలు తెల్పు భాగ్యాన్ని అందించు గాకా! (ఆమీన్)

శ్రోతలారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ వ్యక్తిత్వం అల్లాహ్ తాలా యొక్క తేజస్సుతో నిండి ఒక తేజోవంతమైన వ్యక్తిత్వంగా మారుతుంది. వారి వ్యక్తిత్వం వలనే ఈ ప్రపంచంలో దేవుని తేజస్సు వ్యాపిస్తుంది. వారే ఈ ప్రపంచంలో ఆ దైవ తేజస్సును వ్యాపింపజేయు కేంద్ర బింధువు అవుతారు. ఆ పవిత్రమైన వ్యక్తితో వ్యక్తిగత అనుబంధాన్ని పెంచుకోవడం వలన మానవుడు ఆధ్యాత్మికపరంగా, ప్రాపంచిక పరంగా ఎదుగుతాడు. కావున ఖలీఫాకు దేవుని నుండి లభించే తేజస్సు, విజ్ఞానం, అవగాహనలు, దుఆల ఆమోదపు సంకేతాల నుండి శుభములను పొందడం కోసం ఒక విశ్వాసి పై ఉన్నటు వంటి ప్రధానమైన బాధ్యత ఏమిటనగా, అతడు వర్తమాన ఖలీఫాతో ప్రేమాభిమానాల పరంగా, అంకిత భావపరంగా సమీప సంబంధాలను కల్గి ఉండాలి. ఈ కాలంలో అల్లాహ్ తాలా ఖిలాఫత్‌తో అనుబంధాన్ని పెంచుకోవడానికి ఎన్నో సులభమైన మార్గాలను ఏర్పాటు చేశాడు. ఇలాంటి మార్గం గతంలో ఎన్నడు లేకుండెను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఉపదేశాలు, ప్రసంగాలు, ఉపన్యాసాలు, ఆధ్యాత్మికతను నింపు నట్టి సమావేశాలను చూడడం, వినడం మరియు వాటి నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని పొందడం మరియు క్రమశిక్షణ కోసం అల్లాహ్ తాలా ప్రతికాలంలో నూతన సామాగ్రిని ఈ విశ్వాస వంతులైన సమాజానికి అందిస్తూ వచ్చాడు. ఎం.టి.ఏ సాటిలైట్, చానల్స్, యూ ట్యూబ్ మరియు ఆప్స్ వంటి ప్రసార మాధ్యమాలు మరియు ప్రచురితాలు బదర్ వార పత్రిక లో జుమా ప్రసంగాలు, ప్రసంగాలు, పర్యాటక నివేధికలు, హుజూర్ అన్వర్‌తో సమావేశాలు, ఇతర కార్యక్రమాలు మరియు వాటికి సంబంధించిన నివేధికలు మార్గదర్శకాల రూపంలో ప్రచురించ బడుతున్నాయి. వీటి ద్వారా కూడ అల్లాహ్ ఖిలాఫత్‌తో అనుసంధానం కావడానికి కావలసిన సామాగ్రిని నేటి కాలానికి అనుగుణముగా ఏర్పాటు చేశాడు. కావున ఖిలాఫత్‌తో అనుసంధానం కావడానికి మార్గాలు తక్కువగా ఏమి లేవు. కేవలం మనం వాటి ద్వారా ప్రయోజనాన్ని పొందుతూ, మన మరియు మన పిల్లలను చక్కదిద్దుకోవడానికి ప్రయత్నించాలి.

పవిత్ర ఖుర్ఆన్ మరియు అహాదీస్‌లలో విశ్వాసుల గుర్తు "విన్నాము మరియు


**అహాదీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671)

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

**అహాదీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చోవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ఆచరించాము" గా పేర్కొనడం జరిగింది. అనగా వారు ఎల్లప్పుడు వారి ఇమాం మాటలను శ్రద్ధతో వింటారు, అర్థం చేసుకుంటారు, గుర్తుంచుకుంటారు. ఆపై ఆ అంశాలపై మనస్ఫూర్తిగా ఆచరిస్తుంటారు.

శ్రోతలారా! విధేయత యొక్క మొదటి మెట్టు వినడం. ఇందుకోసమే ఈ లక్షణాన్ని విధేయత కంటే ముందుగానే పేర్కొనడం జరిగింది. పవిత్ర ఖుర్ఆన్‌లో తమ ఆధ్యాత్మిక జీవితపు మనుగడ కోసం అల్లాహ్ మరియు అతని ప్రవక్త పిలుపును వినవలెనని ఆదేశించడం జరిగింది. కావున ఆ ఆదేశం తన స్థాయి పరంగా ఖలీఫతు ౙ్రసూల్ విషయంలో కూడ ఈ విధముగానే కొనసాగుతుంది. కావున వారి మాటలను వినడం, అందుకు అనుగుణముగా నడుచుకోవడం కూడ విశ్వాసుల లక్షణమే. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి జుమా ప్రసంగాలను, ఉపన్యాసాలను క్రమం తప్పకుండా వినడం ద్వారనే హుజూర్ మన నుండి ఏమి కోరుకుంటున్నారు,? హుజూర్ ఏ విధముగా మన జీవితాలను చక్కదిద్దాలని చూస్తున్నారు?, ఏ విధముగా మనకు శిక్షణ ఇవ్వాలని చూస్తున్నారు? అనే విషయం మనకు తెలుస్తుంది. కావున ఎవరైతే ఈ ప్రసంగాలను, ఉపన్యాసాలను క్రమం తప్పకుండా వినుటకు ప్రయత్నించరో వారు ఖిలాఫత్ నుండి లభించు శుభములను కూడ పొందలేక పోతుంటారు.

గౌ॥ ముబారక్ సిద్ధీఖ్ గారు యు.కే సాలాన అన్సారుల్లాహ్ ఇజ్తిమా 2018లో ఒక ఘటనను ఈ విధముగా తెలిపారు:

"హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిధిలో ఒకసారి కూర్చునే భాగ్యము నాకు లభించినది. ఆ సమయంలో నేను ఇలా విన్నవించుకున్నాను. హుజూర్ నేను మిమ్ములను చాలా సంవత్సరాలుగా చూస్తున్నాను. మీరు నేటి వరకు ఏ ఒక్క జుమా నమాజ్‌ను చదివించకుండా వదిలివేయలేదు. కొన్ని సందర్భాలలో గొంతు సరిగా లేకపోవడం, లేదా జ్వరం రావడం లేదా మరేదైన శారీరక ఇబ్బందులు ఉంటాయి కదా! అలా కావాలని కోరుకోవడం లేదు కాని, హుజూర్ మీకు ఎన్నడు కూడ ఎలాంటి అనారోగ్య సమస్యలు రాలేదు, వాటి కారణంగా జుమా చదివించను అని అనలేదు కదా! అని అన్నారు. అందుకు హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఒక చిరునవ్వు చిందించి, ఇలా అన్నారు: నేను చాలా సాధారణమైన వ్యక్తిని. నాకు కూడ ఇలాంటి సమస్యలు ఎదురవుతాయి. కాని నేను ఏది ఏమైనకూడ నా పనిని నేను పూర్తి చేస్తుంటాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ 15 సంవత్సరాల మధ్య కాలంలో ఏ ఒక్క జుమా కూడ తప్పిపోలేదు. ఆ తరువాత మరల హుజూర్ ఇలా తెలిపారు: కేవలం ఒకే ఒక రోజు ఇలా వచ్చింది. పండుగా మరియు జుమా రెండు ఒకే రోజు వచ్చాయి. కావున పండుగ ప్రసంగం ఇచ్చినందున ఆ రోజు జుమా ప్రసంగాన్ని కొద్దిగానే ఇచ్చాను. అలా నేను ఆ రోజు జుమా నమాజ్‌ను కూడ చదివించాను. మరొక సందర్భములో హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: నేను కూడ అనారోగ్యానికి గురవుతాను, కాని కొన్ని మందులు వేసుకుంటాను, ఫలితముగా త్వరగా స్వస్థత లభిస్తుంది.

ఒక మహాగొప్ప వ్యక్తి, వారు 2000 ఉత్తరాలను ఒకే రోజు చూస్తుంటారు. ఆ రోజే 100 మందికి పైగా సభ్యులను కలిసి వారి సమస్యలను వింటూ ఉంటారు. వారికి మార్గదర్శకాలు కూడ ఇస్తుంటారు. వారికి 200లకు పైబడిన దేశాల సమస్యలను గూర్చిన చింతన ఉంటుంది. అయినా కూడ వారు క్రమం తప్పకుండా మన క్రమశిక్షణ కొరకు జుమా ప్రసంగాన్ని ఇస్తున్నప్పుడు ఆ ప్రసంగాన్ని మనం శ్రద్ధతో విననిచో, ఆ ప్రసంగం నుండి ప్రయోజనాన్ని పొందనిచో చాలా విచారించ దగిన అంశం అవుతుంది.

మేరే ఆఖాకి ముహబ్బత్ హై మేరి రూహ్‌కి రాహత్
ఉస్‌కి షఫఖత్ భరి నజరోఁ కి అతా హై దౌలత్

గౌరవనీయులారా! అందం లేదా ఉపకారం మానవున్ని కట్టిపడేస్తుందని అంటు ఉంటారు. ఖలీఫాలు మనకు అందముగా, ఉపకారులుగా కనిపిస్తూ ఉంటారు. హుజూర్ అన్వర్ జుమా ప్రసంగాల కోసం, ఉపన్యాసాల కోసం స్వయముగా నోట్స్ తయారు చేసుకుంటారనే విషయం మన అందరికి తెలిసిందే. ఆయా నోట్స్‌లో నేటి కాలపు అవసరాలను దృష్టి యందుంచుకొని జమాఅత్ సభ్యుల క్రమ శిక్షణ కోసం హుజూర్ హితోపదేశం చేస్తుంటారు. మన ప్రియతమ నాయకులు, మనస్సును రంజింప జేయునట్టి హితోపదేశాల ద్వారా మనకు శిక్షణ ఇస్తుంటారు. తమ విశ్రాంతిని, కాలక్షేపాన్ని త్యజించి మన ఆధ్యాత్మిక శిక్షణ కోసం కృషి చేస్తుంటారు. గౌ॥ ఆసిఫ్ మహ్మూద్ బాసిత్ గారు ఈ విధముగా వ్రాసారు:

ఈ రోజు నేను హుజూర్ అన్వర్ ను కలిసిన విషయాలను వ్రాసాను. నేను హుజూర్ అన్వర్ కార్యాలయములోకి ప్రవేశించగానే నాకు ఆశ్చర్యం వేసింది. హుజూర్ అన్వర్ తమ పనులను యదావిధిగానే కొనసాగిస్తూ ఉన్నారు. కాని తమ కుడి చేతికి ఒక పట్టిని కట్టుకొని కూర్చున్నారు. అనగా మణికట్టు మరియు బ్రొటనవేలుకు బలం చేకూర్చడం కోసం కట్టుకున్నారు. నేను ఆశ్చర్యంతో హుజూర్! ఈ పట్టి ఎందుకు? చేతికి ఏమైంది? అని అడిగాను. హుజూర్ ఎంతో ప్రశాంతముగా ఆ చేతితోనే వ్రాస్తూనే అంత బాగానే ఉన్నది. ఏమైంది? ఎందుకల అడిగావు? అని ఎదురు ప్రశ్నించారు. అందుకు నేను మరి హుజూర్ మీరు మీ చేతికి ఆ పట్టిని ఎందుకు కట్టుకున్నారు? అని అడిగాను. అప్పుడు హుజూర్ ఒకే విధముగా చాలా కాలంగా వ్రాస్తు ఉండడం వలన మణికట్టు నుండి బ్రొటన వేలు వరకు కండరాల్లు నొప్పి పెడుతున్నాయి. ఆపై సుదూర ప్రాంతాల నుండి కలవడానికి వచ్చిన వారు అభిమానంతో, ఉత్సాహంతో బలంగా చేతులను కలుపుతుంటారు. ఈ బాధను వారికి చెప్పి వారిని అడ్డుకోలేక పోవుచున్నాను. కావున కొద్దిగా నొప్పి ఉన్నది. త్వరగానే తగ్గిపోతుంది. ఈ విషయాన్ని ప్రక్కన పెట్టుము. నీవు వచ్చిన పనిని గూర్చి చెప్పుము అని అన్నారు. హుజూర్ ఆదేశం కావున ఆ విషయాన్ని నేను ప్రక్కన పెట్టాను. ఆ తరువాత జమాఅత్ విషయాలను హుజూర్ గారికి విన్నవించు కున్నాను. ఆపై మార్గదర్శకాలను పొందాను. నా పని ముగించుకొని వచ్చే సరికి జొహర్ నమాజ్ సమయం అయింది. నేను హుజూర్ అన్వర్‌ను కలిసి బయటికి వచ్చి వజూ చేసుకొని నేరుగా మస్జిద్ ముబారక్‌కు వెళ్ళి కూర్చున్నాను. సాధారణముగా హుజూర్ మస్జిద్‌కు వచ్చి వెళ్ళునట్టి సమయాలలో నేను నా చూపులను క్రిందికి వాల్చుకొని కూర్చుంటాను. కాని ఈ రోజు అలా చేయలేదు. నమాజ్ చదివించడం కోసం హుజూర్ మస్జిద్‌కు వచ్చినప్పుడు నా చూపులు హుజూర్ చేతి వైపు మళ్ళినాయి. హుజూర్ చేతికి ఆ పట్టి లేకుండెను. నా మనస్సు ప్రియమైన ఖలీఫా కోసం చలించిపోయింది. తమ బాధను తమ వరకే దాచుకునే గొప్ప వ్యక్తిత్వం గలవారు మన ప్రియమైన, అభిమాన ఇమాం. మన బాధలను ఆలకించేవారు, మన భారాన్ని తేలికగా చేయువారు, జమాఅత్ సభ్యులు ఎక్కడ బాధపడుతారో అనే భావనతో తమ బాధలను దాచుకుంటారు. ఆపై చిరునవ్వు చిందిస్తూ పలకరిస్తూంటారు. కావున మనందరం కలసి మన ప్రియతమ ఖలీఫా గారి కోసం దుఆ చేద్దాం రండి!. ఓ అల్లాహ్! నీవు మా ప్రియతమ ఇమాంను నీ సంరక్షణలో కాపాడుము. మా ప్రియతమ నాయకుని అన్ని సమస్యలను నీవే దూరం చేయుము. మా ప్రియతమ ఖలీఫాకు ఆయురారోగ్యములను ప్రసాదించుము. నేటి కాలంలోమాకు శాంతి, సామరస్యతలను, ప్రేమను రాగాలను, నిజమైన సంతోషాలను పంచువారు వీరు తప్ప మరెవరు లేరు. (అల్ హకం, 23 ఆగష్టు 2019)

గౌరవనీయులారా! ఒకవైపు హుజూర్ గారు మన చిన్న చిన్న భావాలను కూడ గుర్తిస్తుంటారు. మరోవైపు మన కోసం తమను తాము ఇబ్బందులకు గురి చేసుకుంటూ జుమా ప్రసంగాలు, ఉపన్యాసాల కోసం నోట్స్ తయారు చేసుకుంటారు. అది కూడ మన క్రమశిక్షణ కోసం. మరి మనం కూడ అంతే శ్రద్ధతో హుజూర్ అన్వర్ జుమా ప్రసంగాలను, ఉపన్యాసాలను వింటున్నామా? అందుకు అనుగుణముగా నడుచుకుంటున్నామా? లేనిచో విచారించ దగిన విషయం. మనం అందరం ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

శ్రోతలారా! హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**
అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

బినస్రిహిల్ అజీజ్ నూతన తరాల వారికి ఏ విధముగా క్రమశిక్షణ నేర్పుతున్నారో మనం కూడ స్వయముగా చూస్తునే ఉన్నాము. పిల్లలు మరియు యువకుల తరగతులలో ఎంతో ప్రేమగా, ఆప్యాయతతో, స్నేహ పూర్వకముగా మాట్లాడడంను మనం చూస్తూనే ఉన్నాము. హుజూర్ సమయ సందర్భాను సారంగా సభ్యతతో కూడిన హాస్యప్రదమైన కథనాలను కూడ వినిపిస్తుంటారు. ఈ విధముగా నూతన తరాల వారికి కూడ ఖిలాఫత్ పట్ల అభిమానం, ప్రేమానురాగాలు పెరుగుతూ పోతున్నట్లు కనిపిస్తుంది. కావున మనం కూడ స్వయముగా హుజూర్ కార్యక్రమాలను వినాలి. మన పిల్లలకు కూడ ఎం.టి.ఏ కార్యక్రమాలను చూపించాలి. అప్పుడే మన రాబోవు తరాల వారు ఖిలాఫత్ నీడలో జీవితాన్ని కొనసాగిస్తారు.

అహ్మదియ్య ముస్లిం ఉమెన్ స్టూడెంట్ అసోసియేషన్ జర్మని సభ్యురాళ్లతో సమావేశ సందర్భముగా ఒక యువతి హుజూర్ అన్వర్‌తో ఈ విధముగ విన్నవించుకున్నది. అస్సలాము అలైకుం హుజూర్. నేను డెంటల్ స్టూడెంట్‌ను. పైగా వివాహితను. అందుకు హుజూర్ చిరునవ్వు చిందిస్తూ భలే! వివాహితవు, పైగా డెంటిస్ట్ స్టూడెంట్‌వు. ఒకవేళ నీ భర్త ఎక్కువగా మాట్లాడినచో దంతాలను తీస్తావు అన్నమాట! అన్ని అన్నారు. ఆ హాస్య స్పద సమయంలోనే ఆ యువతి హుజూర్ అన్వర్‌ను ఇలా ప్రశ్నించింది. హుజూర్ ప్రతి రోజు ఒక గంట ఎంటిఏ చూడాలని మీరు తెలిపారు. ఇందుకు మేము ఎలా మా సమయాన్ని కేటాయించుకోవాలి. మేము ఇతర పనులలో బిజిగా ఉంటాము కదా!. అందుకు హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఒకవేళ అంత సమయం కేటాయించలేక పోయినచో చివరికి వారానికి ఒకసారైన క్రమం తప్పకుండా నా జుమా ప్రసంగాన్ని శ్రద్ధగా వినండి. నిబంధనలు అందరికి ఒకే విధముగా ఉండవు. సమయాన్ని కేటాయించు కోవలసి ఉంటుంది. ఒక గంట కాకపోయిన ప్రతి రోజు 10 నిమిషాలు లేదా 15 నిమిషాలను కేటాయించుకోండి. మీకు నచ్చిన కార్యక్రమాన్ని చూడండి. వారానికి ఒకసారి జుమా ప్రసంగానే శ్రద్ధగా వినండి. కొన్ని సమావేశాలలో నేను చేసిన ప్రసంగాలను అప్పుడప్పుడు ప్రసారం చేస్తుంటారు,వాటినైన చూడండి. మీకు తీరిక ఉన్నప్పుడు ఇతర కార్యక్రమలను చూడడానికి ప్రయత్నించండి.

యే ముహబ్బత్ నసీబోఁ సే మిలా కరితిహై
చల్‌కే ఖుద్‌ఆయే మసీహా కిసీ బీమర్‌కే పాస్

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జుమా ప్రసంగాలలో మరియు ఉపన్యాసాలలో నమాజ్‌ను స్థాపించు విషయంను గూర్చి, దుఆలు మరియు ప్రార్థనల ప్రామాణికంను పెంచుకోవడంను గూర్చి అదే విధముగా అనేక శిక్షణ అంశాలను గూర్చి మనకు దిశానిర్దేశాలు చేస్తుంటారు. ఇవన్నియు మన ఆధ్యాత్మిక జీవనానికి మరియు ప్రగతికి ఎరువుగా పని చేస్తుంటాయి. ప్రతి స్వచ్ఛమైన అహ్మది మనస్ఫూర్తిగా తన ఆత్మపరిశీలన చేసుకోవాలి. వారు ఈ మైదానంలో ఆచరణాత్మకముగా ఉన్నారా? లేదా?. ఖిలాఫత్ పట్ల విధేయత, అభిమానాలు నామ మాత్రముగా ఉండకూడదు. స్వచ్ఛమైన స్ఫూర్తిని కల్గిఉండాలి. అందుకు నిదర్శనం కూడ కనిపించాలి. మార్గదర్శకాలను అనుసరిస్తూ మంచిగా మారుటకు, మంచి మార్పును కల్గించుకొనుటకు ప్రయత్నించడమే నిజమైన నిదర్శం అనబడుతుంది.

ఖిలాఫత్ వ్యవస్థ పట్ల విశ్వాసుని బాధ్యత ఏమిటనగా, కేవలం వారు ఒక్కరే ఈ వైభవోపేతమైన అనుగ్రహం నుండి ప్రయోజం పొందడమే గాకుండా తమ పిల్లలను కూడ ఖిలాపత్ కోసం అన్ని రకాల త్యాగాలు సమర్పించుటకు బాధ్యతతో సిద్ధముగా ఉండునట్టు తీర్చి దిద్దవలెను. నేటి బాలలు, యువకులు రాబోవు రోజులలో జమాఅత్ బాధ్యతలను నెరవేర్చువారు. ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. కావున వారి హృదయాలలో ఖిలాఫత్ వ్యవస్థ పట్ల ప్రేమా భిమానాలను సృష్టించి వారిని ఈ శుభప్రదమైన వ్యవస్థతో మమేకం చేయడమే తల్లి దండ్రుల ఒక గొప్ప బాధ్యత. మనమే మన భావితరాలకు శిక్షణ ఇవ్వడం కోసం వారిని కూడ ఎం.టి.ఏ తో అనుసంధానం చేయాలి.

గౌరవనీయులారా! హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు: ఎం.టి.ఏ లో ఖలీఫతుల్ మసీహ్ జుమా ప్రసంగం లేదా మరేదైన ప్రసంగం ప్రసారం అవుచున్నప్పుడు టీ.వి సౌండ్‌ను పెంచండి. ఫలితముగా ఇంట్లో ఉన్నటు వంటి చిన్న పిల్లలకు కూడ వర్తమాన ఖలీఫా మాటలు వినిపిస్తాయి. అలా వారి శిక్షణ కూడ జరుగుతుంది.

విశ్వాసుల జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ మరియు సభ్యులందరు ఒకే త్రాటిపై ఏకం కావడం వంటివి ఒక గొప్ప దైవానుగ్రహంగా భావించాలి. ఈ బహుమానంను గౌరవిస్తూ, పూర్తిగా విలువలతో నేటి కాలపు ఈ అనుగ్రహాన్ని పటిష్టముగా పట్టుకోవడం, మరియు ఈ వ్యవస్థతో మనస్ఫూర్తిగా అనుసంధానం కావడం ఇరులోకాల సాఫల్యతలకు శుభసూచకం అవుతుంది.

శ్రోతలారా! హుజూర్ అన్వర్ గారి క్రమశిక్షణ విధానం విన్నూతనంగా ఉంటుంది. అందుకు ఉదాహరణ కూడ ప్రపంచంలో మరెక్కడ లభించదు. హుజూర్ అన్వర్ గారి ప్రెస్ సెక్రటరి గౌ॥ ఆబిద్ ఖాన్ గారు ఒక ఘటనను ఈ విధముగా తెల్పుచున్నారు. వారి ఇంటి యొక్క పెద్ద కిటికికి ఉన్నటు వంటి గ్లాస్ తలుపులను పొరుగు వారి పిల్లలు ఫుట్‌బాల్ ఆడుతూ ఉండగా బాలు తగిలి పగిలి పోయింది. పొరుగు వారు మరియు వారి పిల్లలు వచ్చి ఆబిద్ ఖాన్ గారి శ్రీమతిని క్షమాపణలు అడిగారు. ఆపై గ్లాస్‌కు అయ్యే ఖర్చును కూడ తన కుమారుడి జేబు ఖర్చులో నుండి చెల్లిస్తామని విన్నవించుకున్నారు. వాగ్దానం కూడ చేశారు. పొరుగు వారు క్షమాపణలు చెప్పినందుకు, ఖర్చును చెల్లిస్తామని వాగ్దానం చేసినందుకు ఒక పెద్ద మొత్తం ఖర్చు చేయకుండా మిగులుతుందని ఆబిద్ ఖాన్ గారు సంతోషించారు. ఆ తరువాత ఆబిద్ ఖాన్ గారు జరిగిన ఘటనను హుజూర్ అఖ్దస్ గారికి తెలిపారు. హుజూర్ అఖ్దస్ పూర్తిగా విన్న తరువాత ఆబిద్ ఖాన్ గారితో ఇలా అన్నారు. "మీరు ఆ పొరుగు వారి నుండి లేదా వారి కుమారుడి నుండి ఒక రూపాయి కూడ తీసుకోవద్దు. అందరిని ప్రేమించాలని, ఇతరుల హక్కులను చెల్లించాలని ఇస్లాం మాకు నేర్పుతుంది. ఇతరులకు ప్రయోజనాన్ని చేకూర్చడం కోసం ప్రత్యేకించి పొరుగు వారి కోసం తమ హక్కులను కూడ వదులుకోవాలని ఇస్లాం నేర్పుతుంది. తమ పొరుగు వారి హక్కులను గూర్చి ఇస్లాం మాకు తెల్పిన ఆధారముగా పగిలిపోయిన గ్లాసు తలుపులకు ఎలాంటి నగదు ను తీసుకోము అని తెల్పుమని అన్నారు. మరల హుజూర్ అన్వర్ వారితో ఇలా అన్నారు. నీవు వారికి ఎలాంటి ఉపకారం చేయడం లేదని, కేవలం పొరుగు వారి హక్కులను చెల్లిస్తున్నానని, ఇతరులకు సహాయ సహకారములను అందించాలని, వారితో మర్యాద పూర్వకముగా వ్యవహరించాలని ఇస్లాం బోధిస్తున్నదని, ఇదే అసలైన ఇస్లాం అని, మీడియాలో, టీ.విలో చూపించునది నిజమైన ఇస్లాం కాదని తెలియజేయుము. మరల హజ్రత్ అఖ్దస్ ఇలా తెలిపారు: ఒకవేళ వారు బలవంతముగా డబ్బులు ఇవ్వాలని చూసినచో ఆ నగదును ఏదేని చారిటిలో చెల్లించమని లేదా అవసరమున్న ఎవరికైన అందించి వారి అవసరాలను తీర్చండి అని చెప్పండి. ఆబిద్ ఖాన్ గారు ఈ విషయాలన్ని తమ పొరుగు వారికి వినిపించారు. వారు చాలా సంతోషించారు. చాలా ప్రభావితులైనారు. ఆబిద్ ఖాన్ గారు తన పొరుగు వారి ఆశ్చర్యక విధానంను గూర్చి హుజూర్ గారికి తెల్పినప్పుడు హుజూర్ అన్వర్ ఇలా అన్నారు: ఈ విధముగానే ప్రచార మార్గాలు తెరుచుకుంటాయి.

ఒకవేళ మనం ఖలీఫతుల్ మసీహ్ ఆకాంక్ష మేరకు మన జీవితాలను కొనసాగించుకున్నచో, మనలను మనం సంస్కరించుకో దలచినచో హుజూర్ అన్వర్ ఉపదేశాలను, మార్గదర్శకాలను, హితబోధనలను గూర్చిన నివేదికలను దినచర్యలను ఎప్పటికప్పుడు తప్పకుండా తెలుసుకోవలెను. ఫలితముగా కేవలం మనం సంస్కరించబడడమే గాకుండా ఏ స్థాయిలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ మనలను తీర్చిదిద్దాలని భావిస్తున్నారో ఆ స్థాయికి కూడ చేరుకుందుము. అదే విధముగా మన సంతానంనకు కూడ క్రమ శిక్షణ లభించును.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ అశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 20 JAN 2022 Issue No. 3.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

శ్రోతలారా! ఉత్తరాల ద్వారా హుజూర్ అన్వర్‌తో వ్యక్తిగత అనుబంధాన్ని పెంచుకోవచ్చును. ఆ అనుబంధము వలన మనకు ఎన్ని శుభములు లభించుననగా, మన విశ్వాసం, స్వచ్ఛత పెరిగిపోవడమే గాకుండా, హుజూర్ అన్వర్ దుఆల ఫలితముగా మన జీవితంలో కూడ మంచి మార్పులు కల్గుతాయి. ఒకవేళ ఎవరి మనస్సులోనైన నేను ఒక సాధారణ వ్యక్తిని, కావున నా ఉత్తరాలను హుజూర్ అన్వర్ శ్రద్ధతో చదవడానికి నా కుటుంబంలో అంత గొప్ప వ్యక్తులు ఎవరు లేరు కదా? అనే ఆలోచనలు కల్గినచో ఆ ఆలోచనలను మదిలో నుండి తీసి పారవేయండి. ఎందుకనగా ఇదొక దైవ పరంపర, మానవ ఆలోచనలకు అతీతమైనది. మనలో చాలా మంది ఈ విషయంలో వ్యక్తిగతమైన అనుభవాన్ని కల్గియున్నారు.

గౌ॥ ముబారక్ సిద్దీఖ్ గారు మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు: "ఒక బాలిక ఇంతఖాబే సుఖున్ కొరకు ఒక లేఖ వ్రాసింది. హుజూర్‌కు కూడ ఒక ఉత్తరం వ్రాసింది. కాని ఆ బాలిక పొరపాటున హుజూర్‌కు వ్రాసిన లేఖను ఇంతిఖాబే సుఖున్ లిఫాఫలోనే పెట్టి పోస్ట్ చేసింది. నేను ఆ లేఖను చదివాను. .. ఆ బాలిక ఆ లేఖలో తన వివరాలు, విషయాలు అన్ని రాసింది. కొంత కాలం తరువాత నాకు సమయం దొరికినప్పుడు నేను హుజూర్ అన్వర్‌తో ఎంతో క్షమాపణతో గౌరవముగా ఒక లేఖను నేను పొరపాటున చదివాను అని విన్న వించుకున్నాను. ఒక బాలిక తన సంఘటనలను పూర్తి వివరముగా వ్రాసింది. ఓ నా సోదరులారా! అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రపంచంలో 200 దేశాల కంటే ఎక్కువ దేశాలలో అహ్మదియ్య జమాఅత్ వ్యాపించి ఉన్నది. ఏదో ఒక గ్రామము లేదా ప్రాంతం నుండి ఆ బాలిక ఆ లేఖ వ్రాసింది. నేను ఆ ఘటనలను వినిపించగా, హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌కు నేను ఏ బాలికను గూర్చి, ఏ గ్రామానికి చెందిన విషయాన్ని, ఏ ప్రాంతానికి చెందిన విషయాన్ని తెల్పుచున్నానో తెలిసిపోయింది. ఇది కేవలం ఖిలాఫత్ యొక్క శుభములు మాత్రమే."

గౌరవనీయులారా! మనకు లభించిన హక్కు అనగా వర్తమాన ఖలీఫాకు లేఖ వ్రాయి హక్కును మనం కోల్పోకూడదు. మనం ఖలీఫా గారి దుఆలకు వారసులం కావలెయును. ఈ అదృష్టం మనకు మరియు మన రాబోవు సంతానానికి చాలా ముఖ్యం. అందుకే మన పిల్లల క్రమ శిక్షణ కోసం హుజూర్ అన్వర్ సన్నిధిలో పదే పదే దుఆల కోసం లేఖలు వ్రాయవలెను. వ్రాసే అలవాటును అలవర్చుకోవలెను.

మనపై ఇది ఎంతటి ఉపకారం. మనం పడుకొని ఉంటాం, కాని మన ప్రియతమ నాయకుడు మన కోసం రాత్రివేళలో దుఆలు చేస్తూ ఉంటారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

" అహ్మదియ్య జమాఅత్ సభ్యులలో ఎవరిని గూర్చి ఖలీఫా గారు చింతిస్తుంటారో వారు చాలా అదృష్టవంతులు. ప్రపంచ వ్యాప్తముగా వ్యాపించిన సమస్య ఏదైన, లేక వ్యక్తిగతమైన, లేక జమాఅత్‌కు సంబంధించినదైన, వర్తమాన ఖలీఫాకు తెలియనిది ఏదియు లేదు. అంతేగాకా వాటిని తీర్చుటకు ఆచరణాత్మకముగా ప్రయత్నిస్తూ దేవుని సన్నిధిలో మోకరిల్లకుండా లేని సమయమే లేదు. దేవునితో దుఆలు చేయని క్షణం లేదు. రాత్రి పడుకునే ముందు కన్నుల ముందు కనిపించని ప్రపంచపు ఏ దేశం కూడ లేదు. వారి కోసం పడుకునే సమయంలో కూడ, మేలుకువ సమయంలో కూడ దుఆలు చేయకుండా లేని సమయం లేదు. (అల్ ఫజల్, 1ఆగష్టు 2014)

శ్రోతలారా! క్రమశిక్షణకు చెందిన ఉత్తమ విధానం ఏమిటనగా, ఇతరుల మనోభావాలను, వారి ఆలోచనలను, వారి గౌరవ మర్యాదలను ఎల్లప్పుడు గుర్తుంచుకొని మాట్లాడవలెను. ప్రేమాను రాగాలను వ్యక్తపర్చునట్టి విధముగా వారితో వ్యవహరించవలెను. కావున ఖలీఫాల శుభప్రదమైన జీవితంలో మనకు ఇలాంటి ఎన్నో శుభప్రదమైన సంఘటనలు కనిపిస్తుంటాయి. జమాఅత్ సభ్యుల కోసం వారి మనస్సులో అమితమైన ప్రేమాభిమానాల ఉదాహరణలు కనిపిస్తుంటాయి. అదే విధముగా ఆబిద్ ఖాన్ గారు తమ డైరిలో మరొక సంఘటనను ఈ విధముగా పేర్కొన్నారు:

2018లో అమెరికా పర్యటనకు చెందిన అంశం ఇది. హుజూర్ అన్వర్ ఒకచోట పరిశీలిస్తూ లైన్లను చూశారు. అక్కడ కొందరు యువకులు కాపాల కోసం నిలబడి ఉన్నారు. మార్గ మధ్యలో బురద ఉన్నదన్న కారణం చేత అక్కడి సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య హుజూర్ ను వారి వద్దకు తీసుకపోవడం లేదు. కాని ప్రియ ఖలీఫా గారు బురదను ఏ మాత్రం పట్టించుకోలేదు. అక్కడి చేరుకొని యువకులను కలిసి పలుకరించారు. ఆ సమయంలో హుజూర్ అన్వర్ మరో చోటుకు అనగా వంటలు తయారు చేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించుటకు వెళ్ళుచున్నారు. అక్కడ హుజూర్ కు టెబుల్ పై ఒక సాలే పురుగు కనిపించింది. హుజూర్ అన్వర్ వెంటనే ఒక టిష్యూ పేపర్‌తో ఆ సాలే పురుగును పట్టుకొని దానిని విసిరి వేయమని అహ్మద్ గారికి ఇచ్చారు. భోజనంలో ఎక్కడ పడిపోతుందో అని హుజూర్ ఆ పని చేశారు.

శ్రోతలారా! సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జమాఅత్ సభ్యుల కొరకు సుదూర ప్రాంతాలకు కూడ పర్యటించేవారు. ప్రయాణ ఇబ్బందులను కూడ లెక్కచేయకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి ప్రియమైన జమాఅత్ సభ్యులను కలవడానికి వెళ్ళేవారు. కొన్ని సందర్భాలలో హుజూర్ గారి ఈ ప్రేమాను రాగాలను చూసి జమాఅత్ సభ్యులే ఆశ్చర్యపోయేవారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2018వ సంవత్సరంలో అమెరికా, గోయిటేమాలా దేశాలను పర్యటించారు. ఆ పర్యటనలో నిర్వాహకులు హుజూర్ అన్వర్‌ను ఒకరోజు విహార యాత్రకు కూడ తీసుకెళ్ళారు. ఆ క్రమంలోనే అక్కడి ప్రముఖ ఎల్టేన్ చెలిమ వద్దకు కూడ తీసుకవెళ్ళారు. అక్కడ హుజూర్ అన్వర్ గారు వారితో ఇలా అన్నారు. ఈ రోజు అమెరికాకు చెందిన జమాఅత్ సభ్యుల కుటుంబాలను కలసినచో ఎంతో బాగుండేది అని అన్నారు.

ఈ ప్రేమ ఎన్నడు కరిగిపోనిది. మరెక్కడ దొరకనిది. ఈ ప్రేమ వర్తమాన ఖలీఫా మనస్సులో ఎన్నడు కనిపిస్తూనే ఉంటుంది.

ఈ అసాధారణమైన ప్రేమాభిమానాల వలనే జమాఅత్ సభ్యులు కూడ హుజూర్ అన్వర్‌ను ఒక్కసారైన చూడాలనే ఉత్సాహంతో వేలాది మైళ్ళను దాటుచూ, ఏ సమస్యను లెక్కచేయకుండా తమ ప్రియ ఖలీఫాను చూసేందుకు చేరుకుంటారు. సత్యవంతుల సాన్నిహిత్యంలో ఉండడం, వారి సాన్ని హిత్యం నుండి ప్రయోజనాన్ని పొందడం కోసం విశ్వాసం తప్పని సరి. నేటి కాలంలో అల్లాహ్ తాలా ఖిలాఫత్ రూపంలో మనకు సత్యవంతుల సాన్నిహిత్యాన్ని అనుగ్రహించాడు. ఈ అనుగ్రహం మన క్రమశిక్షణ, మంచి మార్పుకు చాలా ముఖ్యం. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖిలాఫత్ నీడలో జమాఅత్ సభ్యుల ప్రేమాభిమానలను గూర్చి ఇలా తెలిపారు:

ఎవరికి ఎంత వరకు సాధ్యమవుతుందో ప్రయత్నించండి. మహిళలు, పిల్లలు, వృద్ధులు ఏకదాటిగా కన్నీరు పెట్టుకోవడాన్ని నేను చూశాను. ఖిలాఫత్ పట్ల వారి మనస్సులో ఉన్న దీనిని ప్రేమ అని అంటారు. పిల్లలు కుడి నుండి, ఎడమ నుండి, సెక్యూరిటి వారి నుండి తప్పించుకొని వచ్చి అల్లుకునేవారు. ఆ ప్రేమాభిమానాలను అల్లాహ్ తాలా పిల్లల మనస్సులో నాటినాడు. ఇతరులు చెప్పడం వలన ఇలా సాధ్యం కాదు. వారి తల్లి దండ్రులు, వారి బంధువులు ఏకమయ్యే వారు. వారి ప్రేమాభిమానాలు కూడ వర్ణనాతీతం. ఆపై ఆ పిల్లలను హత్తుకునేవారు. అందుకు కారణం మీరు వర్తమాన ఖలీఫాను హత్తుకున్నారు, హుజూర్ ప్రేమను పొందారు కావున వారిని కూడ వారి బంధువులు హత్తుకునేవారు. (మష్అలే రాహ్ సంపుటి 5, పుట 20)

ఇలాంటి పర్యటనలు జమాఅత్ సభ్యుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని పెంచుతాయి. విజ్ఞాన, క్రమశిక్షణలతో పాటుగా నిర్వాహణ పరమైన అంశాలను కూడ నేర్చుకునే అవకాశాలను కల్పిస్తుంటాయి. హుజూర్ అన్వర్ గారి శిక్షణ విధానం, అద్భుత విధానంను గూర్చికూడ మనకు తెలుస్తుంది.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz